


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ
తెలుగు దినపత్రిక


రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 141 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శనివారం 27 సెప్టెంబర్ 2025 | వెల : 4/-



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం
సంప్రదించవలసిన నెం : 9397303326


## మోదీ-పుతిన్ మధ్య అలాంటి సంభాషణేమీ జరగలేదు

- నాటో చీఫ్ వ్యాఖ్యలను ఖండించిన భారత్
- ప్రధాని మోదీ, పుతిన్ మధ్య అలాంటి చర్చలు ఏమీ జరగలేదు
- 'రష్యా నుంచి చమురు కొంటోందన్న కారణంగా భారత్‌పై ట్రంప్ విధించిన అదనపు సుంకాలు రష్యాపై పెద్ద ప్రభావాన్ని చూపుతున్నాయి.

# ఉపాధి హామీ పథకంలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల పనులు

### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేయాలని తెలంగాణ సర్కార్ నిర్ణయం

- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు భలే గుడ్ న్యూస్..
- ఇది కదా కావాల్సింది
- పంచాయతీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీ
- ప్రతి ఇంటి నిర్మాణంలో ఉపాధి పథకం కింద 90 రోజుల పాటు పనులు నిర్వహించేందుకు అనుమతులు
- ఇప్పటికే ప్రతి లబ్ధిదారునికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తోన్న ప్రభుత్వం
- ఇప్పుడు ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు, వ్యయాన్ని తగ్గించేందుకు మరిన్ని సదుపాయాలు



హైదరాబాద్

ఇంటి నిర్మాణ ఖర్చులు పెరగడంతో ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలకు దిగింది. ఇప్పటికే ప్రతి లబ్ధిదారునికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తోన్న ప్రభుత్వం.. ఇప్పుడు ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు, వ్యయాన్ని తగ్గించేందుకు మరిన్ని సదుపాయాలు కల్పిస్తోంది. కూలీల కొరత, పెరిగిన ఖర్చులు, లబ్ధిదారుల ఇబ్బందులు ఉన్న క్రమంలో.. ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను ఉపాధి హామీ పథకంతో అనుసంధానించాలని నిర్ణయించింది. ఈ మేరకు పంచాయతీరాజ్ శాఖ తాజా ఉత్తర్వులు జారీ చేసింది. ఇళ్ల నిర్మాణానికి 90 రోజులు ఉపాధి పనులుగా గుర్తింపు లభిస్తుంది. రోజుకు రూ.307 చొప్పున కూలీలకు చెల్లింపు జరగనుంది. దీంతో మొత్తం 90 రోజులకు కూలీలకు - మిగతా3లో



## ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలి

- వర్షాలపై సీఎం సమీక్ష
- లోతట్టు ప్రాంతాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి
- అన్ని విభాగాల అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలి
- నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలి
- హైదరాబాద్ సిటీలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

హైదరాబాద్

భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో వర్షాలపై సీఎస్ రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. లోతట్టు ప్రాంతాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. అన్ని విభాగాల అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని, నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. హైదరాబాద్ సిటీలో ట్రాఫిక్ ఇబ్బందులు - మిగతా3లో




## చాలా దేశాల్లో అవసరమైనంత శ్రామిక శక్తి లేదు

- విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్
- "గ్లోబల్ వర్క్‌ఫోర్స్ ఎక్కడ ఉండాలన్నది రాజకీయంగా చర్చనీయాంశం
- చాలా దేశాల్లో జనాభా పరిస్థితుల కారణంగా డిమాండ్‌ను కూడా పూర్తి చేసుకోలేని పరిస్థితి నెలకొంది
- హెచ్-1బీ వీసాల ఫీజు పెంపు నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.



## 2417 మంది అమెరికా నుంచి భారత్‌కు

- "భారత ప్రభుత్వం చట్టపరమైన వలస మార్గాలను ప్రోత్సహిస్తుంది
- అక్రమ వలసలను వ్యతిరేకిస్తుంది
- అక్రమ వలసలను ప్రోత్సహించే వ్యక్తులను గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తున్నాం"
- విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ వెల్లడి

## 5 నుంచి 9 ఏళ్ల వయసున్న పిల్లల్లో ట్రైగ్లిజరైడ్స్ అధికం

- రక్తంలో ట్రైగ్లిజరాయిడ్స్ అధికంగా ఉంటే, భవిష్యత్తులో గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం
- జమ్మూకశ్మీర్, వెస్ట్ బెంగాల్‌తో పాటు ఈశాన్య రాష్ట్రాల పిల్లల్లో ఇది మరీ ఎక్కువగా ఉన్నట్లు ప్రభుత్వం రిపోర్ట్

# తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల జీవో విడుదల

- తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం..
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో జారీ
- బీసీ రిజర్వేషన్లపై డెడికేటెడ్ కమిటీ సిఫార్సు
- 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో నెంబర్ 9 విడుదల
- సెప్టెంబర్ 30 లోపు ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు గడువు






## మీ ఫైటర్‌జెట్స్ వస్తే కూల్చేయడానికి సిద్ధం

- రష్యాను హెచ్చరించిన ఐరోపాదేశాలు
- తమ విమానాలు ఎస్తోనియా గగనతలంలోకి చొరబడలేదు
- నాటో మద్దతు లేకుండా కీవ్ అటువంటి ఆరోపణన్లు చేయలేదు
- నాటో కూటమి పూర్తి శక్తితో స్పందించడానికి సిద్ధంగా ఉన్నట్లు ఐరోపా దేశాలు రష్యాను హెచ్చరించాయి

## అరెస్టు చేసుకుంటారా? ఏం చేసుకుంటారో చేస్కోండి




- చూసి చూసి వాళ్ల కళ్ల కాయలు కాస్తున్నాయి
- తన అరెస్టుపై కాంగ్రెసోళ్ల రెండేండ్లుగా కలలు కంటూనే ఉన్నారు
- హైదరాబాద్ మెట్రో నుంచి ఎల్ అండ్ టీ ఎందుకు అర్థాంతరంగా పోయిందో.. సీఎం సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్
- కరోనా కష్టకాలాన్ని కూడా ఎల్ అండ్ టీ ఎదుర్కొంది
- రాష్ట్ర విభజన తర్వాత రైడర్‌షిప్ తగ్గుతదన్న అపోహాలను తట్టుకుని నిలబడ్డది

హైదరాబాద్

కాంగ్రెస్ నేతలపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి ధ్వజమెత్తారు. తన అరెస్టుపై కాంగ్రెసోళ్లు రెండేండ్లుగా కలలు కంటూనే ఉన్నారని కేటీఆర్ పేర్కొన్నారు. చూసి చూసి వాళ్ల కళ్లు కాయలు కాస్తున్నాయని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ఎల్ అండ్ టీ సంస్థపై మీడియాతో మాట్లాడిన సందర్భంగా కేటీఆర్ అరెస్టుపై ఓ మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు ఈ విధంగా బదులిచ్చారు. రేవంత్ రెడ్డి ఏం చేసినా దాని వెనుకాల ఓ స్కీమ్ ఉంటది.. దాని వెనుకాల ఓ స్కాం ఉంటుంది. ఇది పక్కా.. ఆయన పేరుకే ముఖ్యమంత్రి కానీ ఆయన దందా బ్లాక్ మెయిల్. ఇవాళ చెప్పింది చిన్న విషయం.. ఇంకో - మిగతా3లో



## తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా శివధర్ రెడ్డి నియామకం

- డీజీపీగా నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు
- రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అపాయింట్‌మెంట్ ఆర్డర్ అందుకున్న శివధర్ రెడ్డి
- అక్టోబర్ 1న బాధ్యతలు స్వీకరించనున్న శివధర్ రెడ్డి

# 2417 మంది అమెరికా నుంచి భారత్‌కు

**ఇంటర్నెట్‌డెస్క్:** డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అక్రమ వలసలపై కఠిన చర్యలు తీసుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జనవరి నెల మొదలుకొని ఇప్పటివరకు 2,417 మంది అమెరికా నుంచి భారత్‌కు వచ్చారని శుక్రవారం విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ వెల్లడించారు. వారిలో కొందరు బహిష్కరణకు గురికాగా.. మరికొందరు అక్కడ ఉండలేక తిరిగి వచ్చినవారని చెప్పారు "భారత ప్రభుత్వం చట్టపరమైన వలస మార్గాలను ప్రోత్సహిస్తుంది. అక్రమ వలసలను వ్యతిరేకిస్తుంది. ఏదైనా దేశంలో భారతీయులు ఎవరైనా చట్టపరమైన హోదా లేకుండా ఉంటే.. వారి నేపథ్యాన్ని తనిఖీ చేసి నిర్ధారించుకుంటాం. తర్వాత వారిని తిరిగి తీసుకువస్తాం. అక్రమ వలసలను ప్రోత్సహించే వ్యక్తులను గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తున్నాం" అని జైశ్వాల్ వెల్లడించారు. అక్రమ వలసదారులపై ట్రంప్ మొదటి నుంచి కఠినంగా ఉంటున్నారు. ఆయన పదవీ బాధ్యతలు చేపట్టడంతో వారి గుర్తింపు, తరలింపు ప్రక్రియను వేగవంతం చేసిన సంగతి తెలిసిందే. చట్టవ్యతిరేకంగా అగ్రరాజ్యంలో అడుగుపెట్టిన వారిని ప్రత్యేక విమానాల్లో వెనక్కి పంపిన సంగతి తెలిసిందే.

**అమెరికా విశ్వవిద్యాలయాలకూ హెచ్-1బీ కష్టాలు..!**

ఆ వ్యవహారంపై గతంలో భారత ప్రభుత్వం స్పందించిన సంగతి తెలిసిందే. అక్రమ వలసలకు తాము వ్యతిరేకమని, ఈ అంశం అనేక రకాల వ్యవస్థీకృత నేరాలతో ముడిపడి ఉందని పేర్కొంది. వీసా గడువు ముగిసినా లేదా సరైన దస్త్రాలు లేకుండా భారతీయులు అమెరికాతో సహా ఎక్కడ ఉన్నా వారిని తిరిగి తీసుకువచ్చేందుకు వీలు కల్పిస్తామని భారత విదేశాంగశాఖ స్పష్టం చేసింది.




# చాలా దేశాల్లో అవసరమైనంత శ్రామిక శక్తి లేదు

**ఇంటర్నెట్‌డెస్క్:** ప్రపంచ దేశాలకు గ్లోబల్ వర్క్‌ఫోర్స్ అవసరం ఉందని.. దానినుంచి అవి తప్పించుకోలేవని భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ వ్యాఖ్యానించారు. చాలా దేశాల్లో జనాభా పరిస్థితుల కారణంగా డిమాండ్‌ను కూడా పూర్తి చేసుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. హెచ్-1బీ వీసాల ఫీజు పెంపు నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ నిర్వహించిన 'ఎట్ ది ఆర్ట్ ఆఫ్ డెవలప్‌మెంట్: ఎయిడ్, ట్రేడ్, అండ్ డెవలప్‌మెంట్' అనే కార్యక్రమంలో పాల్గొన్నారు. "గ్లోబల్ వర్క్‌ఫోర్స్ ఎక్కడ ఉండాలన్నది రాజకీయంగా చర్చనీయాంశం. కానీ, దానికి ప్రత్యామ్నాయం లేదు. ఆయా దేశాల్లో డిమాండ్.. అక్కడి జనాభాను చూడండి. అందుకే చాలాచోట్ల డిమాండ్‌కు తగినంత శ్రామికశక్తి లేదు. ఇది వాస్తవం. దానినుంచి మీరు తప్పించుకోలేరు. అందుకే మనం మరింత సమర్థవంతమైన, సమకాలీన శ్రామిక శక్తిని సృష్టించాలి. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ ముందున్న అతిపెద్ద సవాలు ఇది.



**భారత సైన్యానికి మరింత 'తేజస్సు'**

ప్రపంచంలోని దేశాల మధ్య విభిన్నమైన వాణిజ్య ఒప్పందాలను మనం చూడబోతున్నాం. ఇతర పరిస్థితుల్లో తీసుకోలేని నిర్ణయాలను కూడా అమలుచేయడం చూడబోతున్నాం. భౌతిక, డిజిటల్ కారణాలతో నేడు వాణిజ్యం చాలా సులభమైపోయింది. మెరుగైన రోడ్లు, షిప్పింగ్, ఎన్నడూ లేనంత సరళమైన వాణిజ్య విధానాలు ఉన్నాయి" అని పేర్కొన్నారు. ప్రపంచం గత మూడు నాలుగేళ్లుగా పంపిణీ వ్యవస్థలు, ఉత్పత్తి సోర్సుల విషయంలో ఆందోళన చెందుతోందన్నారు.

# ట్రంప్‌తో పాక్ ప్రధాని షరీఫ్ రహస్య భేటీ.. ఏం చర్చించారు?

వాషింగ్టన్: దాయాది దేశం పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్.. అమెరికా పర్యటనలో ఉన్నారు. తాజాగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో షెహబాజ్ షరీఫ్ భేటీ అయ్యారు. వైట్‌హౌస్‌లోని ఓవల్ ఆఫీస్‌లో అంతర్గతంగా వీరి సమావేశం జరిగింది. ట్రంప్‌తో పాక్ ప్రధాని రహస్యంగా సమావేశమయ్యారు. మీడియాను అనుమతించలేదు. ఈ భేటీకి పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ కూడా హాజరైనట్టు తెలుస్తోంది. ఇరువురు నేతలు ఏ అంశంపై చర్చించుకున్నారనే ఆసక్తి నెలకొంది. ఇక, ట్రంప్‌తో షెహబాజ్ షరీఫ్ భేటీ కావడం ఇదే తొలిసారి. వివరాల ప్రకారం.. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా పాక్ ప్రధాని షరీఫ్ అమెరికాకు వెళ్లారు. ఈ సందర్భంగా షరీఫ్‌కు ట్రంప్ స్వాగతం పలికారు. అనంతరం.. డొనాల్డ్ ట్రంప్, షహబాజ్ షరీఫ్ మధ్య సమావేశం జరిగిందని తెలుస్తోంది. ఇరువురు నేతలు రహస్యంగా భేటీ అయినట్టు తెలుస్తోంది. ఈ సమావేశంలో భాగంగా ఇరు దేశాల మధ్య దైపాక్షిక ఒప్పందాలు, ప్రాంతీయ భద్రతపై చర్చించినట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ఇక, ఈ సమావేశంలో వారితో పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ మునీర్ కూడా ఉన్నారని సమాచారం. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. అయితే, ప్రపంచ దేశాలపై ట్రంప్ వరుసగా పన్నులు విధిస్తున్న నేపథ్యంలో పాక్ ప్రధాని.. అమెరికా అధ్యక్షుడిని కలవడం గమనార్హం. మరోవైపు ఇప్పటికే పాక్ ఆర్మీ చీఫ్ ఆసిం మునీర్ అమెరికాలో వరుస పర్యటనలు చేసిన సంగతి తెలిసిందే. మునీర్ గతంలో జూన్, ఆగస్టు నెలల్లో అమెరికాలో పర్యటించారు. జూన్ పర్యటనలో మునీర్‌కు ట్రంప్ వైట్ హౌస్‌లో విందు ఇచ్చారు. ఇరు దేశాల మధ్య వాణిజ్యం, ఆర్థిక అభివృద్ధిపై చర్చలు జరిగాయని కొన్ని మీడియా కథనాలు తెలిపాయి. ఆ తరువాత అమెరికా.. పాకిస్తాన్‌లో చమురు నిల్వలను అభివృద్ధి చేయడానికి సహాయం చేస్తామని ప్రకటించింది. అలాగే, పాకిస్తాన్‌కు ఖనిజ రంగంలో 500 మిలియన్ డాలర్ల పెట్టుబడిని కూడా అమెరికా అందించింది.



# మీ ఫైటర్‌జెట్స్ వస్తే కూల్చేయడానికి సిద్ధం

**ఇంటర్నెట్‌డెస్క్:** గగనతల సరిహద్దులను ఉల్లంఘిస్తే నాటో కూటమి పూర్తి శక్తితో స్పందించడానికి సిద్ధంగా ఉన్నట్లు ఐరోపా దేశాలు రష్యాను హెచ్చరించాయి తాజాగా నాటో సరిహద్దుల్లో ఉద్రిక్తతల కారణంగా మాస్కోలో బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ దేశాల దౌత్యవేత్తలు రష్యా మిగ్-31 ఫైటర్‌జెట్ చొరబాట్లపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశం పూర్తిగా రహస్యంగా జరిగింది. దీని వివరాలు తెలిసిన ఓ అధికారి బ్లూమ్‌బెర్గ్ పత్రికకు వెల్లడించారు. రష్యా కమాండర్లు ఉద్దేశపూర్వకంగా ఇలాంటి ఎత్తుగడలకు పాల్పడుతున్నారన్న అభిప్రాయానికి వచ్చారు. అయితే దీనిని రష్యా అధికారులు తిరస్కరించారు. తమ విమానాలు ఎస్తోనియా గగనతలంలోకి చొరబడలేదని.. నాటో పరీక్షించే చర్యలు కావని రష్యా అధికారులు వాదించారు. ఇక పోలెండ్ గగనతలంలోకి డ్రోన్లు చొరబడటంపై స్పందిస్తూ.. అది ఓ తప్పు కారణంగా చోటు చేసుకొందని వివరణ ఇచ్చారు. అయితే ఉక్రెయిన్ దాడికి ప్రతికారంగానే క్రిమియాలో తమ చర్యలు ఉన్నాయని వారు వెల్లడించారు. నాటో మద్దతు లేకుండా కీవ్ అటువంటి ఆపరేషన్లు చేయలేదని పేర్కొన్నారు. ఇక తాము ఐరోపా దేశాలతో పోరాడుతున్నట్లే భావిస్తున్నామన్నారు. ఈ సమావేశం జరిగిందని జర్మనీ అధికారులు ధ్రువీకరించారు. ఇక ఇటీవల క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ స్పందిస్తూ.. తమ యుద్ధవిమానాలు అంతర్జాతీయ నిబంధనలు పాటిస్తున్నాయని చెప్పారు. నాటో లోని తూర్పు ప్రాంత దేశాలు ఈ నెలలో పలుమార్లు రష్యా విమానాలు, డ్రోన్లు తమ గగనతలంలోకి వచ్చినట్లు వెల్లడించాయి. అవసరమైతే నాటో రష్యా విమానాలను కూల్చేయాలని ట్రంప్ కూడా ఇటీవల అభిప్రాయపడిన విషయం తెలిసిందే.



# అసెంబ్లీ ఎన్నికల తర్వాత జేడీయూకు భవిష్యత్తే లేదు


బీహార్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ నేతృత్వంలోని జేడీయూ పార్టీకి భవిష్యత్తే లేదని ఆర్జేడీ అగ్రనేత తేజస్వి యాదవ్ అన్నారు. ఆ పార్టీలో బీజేపీ ఐడియాలజీతో ఉన్నవాళ్లు బీజేపీలోకి వెళ్తారని, సామాజిక న్యాయం, లౌకికవాదాన్ని విశ్వసించేవారు ఆర్జేడీలోకి వస్తారని వ్యాఖ్యానించారు. 'బీహార్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో జేడీయూ పార్టీ ఉండదు. ఎందుకంటే ఆ పార్టీలో బీజేపీ ఐడియాలజీతో ఉన్నవాళ్లు బీజేపీలోకి వెళ్తారు. ఇక సామాజిక న్యాయం, లౌకికవాదాన్ని విశ్వసించే వారు మా పార్టీలోకి వస్తారు' అని వ్యాఖ్యానించారు. జేడీయూ మాజీ ఎమ్మెల్యే రేణూదేవి కుశ్వాహ ఇవాళ ఆ పార్టీకి రాజీనామా చేసి, ఆర్జేడీలో చేరారు. ఆర్జేడీ కార్యనిర్వాహక అధ్యక్షుడైన తేజస్వి యాదవ్ ఆమెకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తేజస్వియాదవ్ మాట్లాడుతూ.. జేడీయూపై, నితీశ్ కుమార్‌పై రాష్ట్ర ప్రజలకు నమ్మకం పోయిందని అన్నారు. పార్టీ క్యాడర్ కూడా నితీశ్ విధానాలతో అసంతృప్తిగా ఉందని తెలిపారు. అందుకే ఆ పార్టీ నుంచి నేతలు ఒక్కొక్కరుగా బయటికి వస్తున్నారని చెప్పారు.



## వీలైనంత త్వరలోనే అమెరికాతో ఒప్పందం

భారత్, అమెరికాలకు మేలు చేసేలా, సాధ్యమైనంత త్వరగా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదర్చుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర వాణిజ్య శాఖ వెల్లడించింది. వాణిజ్య సమస్యలపై చర్చల కోసం అమెరికాకు వెళ్లిన కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూశ్ గోయల్ నేతృత్వంలోని భారత ప్రతినిధి బృందం ఈ మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది. పరస్పర ప్రయోజనకర వాణిజ్య ఒప్పందం కోసం ఇరు దేశాల చర్చలు సానుకూల దృక్పథంతో కొనసాగుతున్నాయని.. ఈ చర్చలు ఫలప్రదమై త్వరలోనే ఒప్పందం ఖరారవుతుందనే సంకేతాలు కనిపిస్తున్నట్లు పేర్కొంది. వాణిజ్య ఒప్పందంలోని వివిధ అంశాలపై భారత ప్రతినిధి బృందం అమెరికా ప్రభుత్వంతో నిర్మాణాత్మక సమావేశాలు నిర్వహించినట్లు వాణిజ్య శాఖ వెల్లడించింది. అగ్రరాజ్యం సైతం భారత్‌లో తమ వ్యాపార కార్యకలాపాలను మరింత పెంచుకోవాలనే ఆలోచనను వ్యక్తం చేసినట్లు తెలిపింది. భారత్‌తో టారిఫ్ చర్చలు గొప్పగా జరుగుతున్నాయని అమెరికా వాణిజ్య కార్యదర్శి హొవార్డ్ లుట్నిక్ తెలిపారు. ఇరుదేశాలు సమష్టిగా ప్రయోజనాలను గుర్తించాయన్నారు. మరోవైపు అక్టోబరులో మలేసియా వేదికగా జరగనున్న ఆసియాన్ శిఖరాగ్ర సమావేశానికి కి ప్రధాని మోదీ, ట్రంప్ హాజరవ్వనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సదస్సుకు అనుబంధంగా జరగనున్న మోదీ-ట్రంప్ మధ్య ద్వైపాక్షిక భేటీలో వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన విషయాలపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే రష్యా చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై ట్రంప్ 50శాతం సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. దానిపై ఇరుదేశాల మధ్య వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయి. ఈ పరిణామాల వేళ ట్రంప్ తాజాగా ఫార్మా ఉత్పత్తులపై టారిఫ్‌లు విధించారు. దీంతో పరిస్థితులు మరింత గందరగోళంగా మారాయి. అమెరికాలో ఉపయోగించే జనరిక్ ఔషధాల్లో 45శాతం, బయోసిమిలర్ ఔషధాల్లో 15శాతం భారత్ సరఫరా చేసినవే. డాక్టర్ రెడ్డీస్, అరబిందో ఫార్మా, జైడస్, సన్‌ఫార్మా, గ్లాండ్ ఫార్మా వంటి సంస్థల మొత్తం ఆదాయంలో 30-50శాతం అమెరికా మార్కెట్ నుంచే లభిస్తున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇప్పుడు ట్రంప్ విధించిన టారిఫ్‌లతో అమెరికా మార్కెట్‌లో ఈ ఔషధాల ధరలు రెట్టింపు కానున్నాయి.

## మోదీ-పుతిన్ మధ్య అలాంటి సంభాషనేమీ జరగలేదు




న్యూ ఢిల్లీపై ట్రంప్ విధించిన టారిఫ్‌లు రష్యాపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయని నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుటె పేర్కొన్న విషయం తెలిసిందే. ట్రంప్ విధించిన టారిఫ్‌లతో ఇబ్బంది పడుతున్న న్యూఢిల్లీ.. రష్యా అధినేతతో ప్రధాని మోదీ మాట్లాడినట్లు తెలిపారు. ఉక్రెయిన్ విషయంలో రష్యా వ్యూహంపై మోదీ ఆరా తీసినట్లు చెప్పుకొచ్చారు. అయితే, ఆయన వ్యాఖ్యలపై భారత్ తాజాగా స్పందించింది. నాటో చీఫ్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించింది. ప్రధాని మోదీ, పుతిన్ మధ్య అలాంటి చర్చలు ఏమీ జరగలేదని స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. 'ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య ఫోన్ సంభాషణకు సంబంధించి నాటో చీఫ్ మార్క్ రుటె చేసిన వ్యాఖ్యలు మా దృష్టికి వచ్చాయి. ఆయన చెప్పినట్టుగా మోదీ-పుతిన్ మధ్య అలాంటి చర్చలు ఏవీ జరగలేదు. ఆయన చేసిన ప్రకటన తప్పు. పూర్తిగా నిరాధారమైనవి' అని విదేశాంగ మంత్రిత్వ శాఖ తన అధికారిక ప్రకటనలో వెల్లడించింది. న్యూయార్క్‌లో నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుటె మాట్లాడుతూ.. 'రష్యా నుంచి చమురు కొంటోందన్న కారణంగా భారత్‌పై ట్రంప్ విధించిన అదనపు సుంకాలు రష్యాపై పెద్ద ప్రభావాన్ని చూపుతున్నాయి. ఈ సుంకాలతో భారత్ కూడా తీవ్ర ఇబ్బంది పడుతోంది. దీంతో రష్యా అధినేతకు ఢిల్లీ నుంచి ఫోన్ వెళ్తోంది. పుతిన్‌తో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడుతున్నారు. ఉక్రెయిన్ విషయంలో రష్యా వ్యూహంపై మోదీ ఆరా తీస్తున్నారు. భవిష్యత్ వ్యూహాల గురించి అడిగి తెలుసుకుంటున్నారు' అని మార్క్ రుటె వ్యాఖ్యానించారు. ఆయన వ్యాఖ్యలు ప్రస్తుతం ఆసక్తికరంగా మారాయి.

## 5 నుంచి 9 ఏళ్ల వయసున్న పిల్లల్లో ట్రైగ్లిజరైడ్స్ అధికం




**న్యూఢిల్లీ:** దేశంలో 5 నుంచి 9 ఏళ్ల మధ్య వయసున్న మూడోవంతు పిల్లల్లో ట్రైగ్లిజరైడ్స్ అధికంగా ఉన్నట్లు గుర్తించారు. జమ్మూకశ్మీర్, వెస్ట్ బెంగాల్‌తో పాటు ఈశాన్య రాష్ట్రాల పిల్లల్లో ఇది మరీ ఎక్కువగా ఉన్నట్లు ప్రభుత్వం రిపోర్టులో వెల్లడైంది. బెంగాల్‌లోని 67 శాతం, సిక్కింలోని 64 శాతం, నాగాలాండ్‌లోని 55 శాతం, అస్సాంలోని 57 శాతం, జమ్మూకశ్మీర్‌లోని 50 శాతం పిల్లల్లో అత్యధిక స్థాయిలో ట్రైగ్లిజరాయిడ్స్ ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. రక్తంలో ట్రైగ్లిజరాయిడ్స్ అధికంగా ఉంటే, భవిష్యత్తులో గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది. కేరళ, మహారాష్ట్ర పిల్లల్లో మాత్రం అత్యల్పంగా ట్రైగ్లిజరైడ్స్ ఉన్నట్లు తేల్చారు. కేరళలో 16.6 శాతం, మహారాష్ట్రలో 19.1 శాతంగా ఉంది. స్టాటిస్టిక్స్ అండ్ ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ మంత్రిత్వశాఖ రిలీజ్ చేసిన చిల్డ్రన్ ఇన్ ఇండియా 2025 బుక్‌లో ఈ రిపోర్టు ఇచ్చారు. చండీఘడ్‌లో జరిగిన సీఎంసీఎస్ఎస్ఓ కార్యక్రమంలో ఈ రిపోర్టును రిలీజ్ చేశారు. ప్రభుత్వ మంత్రిత్వ కార్యాలయాలు, శాఖలు సేకరించిన డేటా ద్వారా అంచనా వేశారు. నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే 2019-21, నేషనల్ న్యూట్రిషన్ సర్వే 2016-18 రిపోర్టులను ప్రచురించిన తరహాలో డేటాను సేకరించారు. ప్రి మాచ్యూరిటీ, తక్కువ బరువు ఉన్న పిల్లల్లో ఎక్కువగా మరణాలు సంభవిస్తున్నట్లు తెలిపారు. అఫిక్సియా(ఆక్సిజన్ అందకపోవడం), గాయాలు, న్యూమోనియా వల్ల కూడా శిశువుల్లో మరణాలు చోటుచేసుకుంటున్నాయి. దేశంలో ఉన్న టీనేజర్లలో అయిదు శాతం మంది హైపర్‌టెన్సివ్‌గా ఉన్నట్లు గుర్తించారు. ఢిల్లీలో అత్యధికంగా హైపర్ పిల్లల సంఖ్య 10 శాతంగా ఉంది. ఆ తర్వాత యూపీ(8.6), మణిపూర్(8.3), చత్తీస్‌ఘడ్(7 శాతం) రాష్ట్రాలు ఉన్నాయి. భారత్‌లో ఉన్న 16 శాతం మంది టీనేజీ యువతలో ట్రైగ్లిజరైడ్స్ అధికంగా ఉన్నట్లు గుర్తించారు.

# అరెస్టు చేసుకుంటారా? ఏం చేసుకుంటారో చేస్కోండి

-మొదటిపేజీ తరువాయి

నాలుగైదు రోజుల్లో ఒక పెద్ద విషయం కూడా చెబుతాను. ఇంకో కార్పొరేట్ సంస్థను ఎట్ల బ్లాక్ మెయిల్ చేశాడో అది కూడా చెప్తాను. ఆధారాలతో సహా చెప్తాను అని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెసోళ్లు రెండేండ్లుగా కలలు కంటూనే ఉన్నారు. వాళ్ల కళ్లు కాయలు కాస్తున్నాయి. మమ్మల్ని అరెస్టు చేసుకుంటారా.. ఏం చేసుకుంటారో చేస్కోండి.. నేను ఏ తప్పు చేయలేదు. ఎంత ధైర్యం ఉంటే.. నేను ఒక మంత్రిగా పదేండ్లు పని చేశాను.. లై డిటెక్టర్ టెస్టుకు సిద్ధమని చెప్పాను. సీఎంను అడిగాను.. ఆయన స్పందించలేదు. ఏసీబీ కేసు ఇద్దరి మీద ఉంది.. మీ కెమెరాల ముందే లైడిటెక్టర్ టెస్ట్ తీసుకుంటా రండి అని చెప్పాను. ఇప్పుడు కూడా అదే ఆఫర్ ఇస్తున్నా.. నేను తప్పు చేయలేదు కాబట్టి నిజాయితీకి ధైర్యం ఎక్కువ.. నేను తప్పు చేయలేదు కాబట్టి నాకు ఆధైర్యం ఉంది. అరెస్టు చేసుకుంటారా..? ఏం చేసుకుంటారో వదిలేయండి. నన్ను అరెస్టు చేస్తే పైశాచిక ఆనందం వస్తుందొచ్చు సీఎం రేవంత్ రెడ్డికి అది కూడా ఒకే. కానీ మేం కాంగ్రెస్ పార్టీని వదిలిపెట్టం.. 4 వేల పెన్షన్.. తులం బంగారం, స్కూటీ ఇవన్నీ ఇచ్చేదాకా కాంగ్రెస్ ను వెంటాడుతూనే ఉంటాం.. నీవెన్ని డైవర్షన్ గేమ్‌లు ఆడినా మేం వదిలిపెట్టం కాంగ్రెస్ పార్టీని అని కేటీఆర్ తేల్చిచెప్పారు.

### ఆ 280 ఎకరాల భూమిపై సీఎం రేవంత్ కన్నుపడింది.. కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్ మెట్రో నుంచి ఎల్ అండ్ టీ ఎందుకు అర్ధాంతరంగా పోయిందో.. సీఎం సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కరోనా కష్టకాలాన్ని కూడా ఎల్ అండ్ టీ ఎదుర్కొంది. రాష్ట్ర విభజన తర్వాత రైడర్‌షిప్ తగ్గుతదన్న అపోహాలను తట్టుకుని నిలబడ్డది. ఒక వైపు మీరు చెబుతున్నారు తెలంగాణ రైజింగ్ అని.. మరి రైజింగ్ ఉంటే ఎల్ అండ్ టీ ఎందుకు పారిపోయే పరిస్థితి వచ్చిందో చెప్పాలి. స్వయంగా ఎల్ అండ్ టీ సంస్థను సీఎం బెదిరిస్తున్నారు నిస్సిగ్గుగా.. ఎల్ అండ్ టీ సీఎఫ్‌వో శంకర్ రామన్‌ను జైల్లో వేస్తా అని చెప్పాడు సీఎం రేవంత్ రెడ్డి. ఫ్రీ బస్సు వల్ల మెట్రోకు నష్టం జరుగుతుంద అని అన్నాడు శంకర్ రామన్. అంతే దానికి జైల్లో వేస్తా అన్నాడు సీఎం. నువ్వేమన్న నియంతవా.. నువ్వేమైనా కిమ్‌వా.. ఇంత అరాచకమా..? నీ ఇష్టమున్నట్టు మాట్లాడుతావా.. అహంకారపూరితంగా మాట్లాడుతావా..? మీ తప్పులు ఎత్తి చూపిస్తే జైల్లే వేస్తావా సమస్యను పరిష్కారించాల్సింది పోయి వార్నింగ్ ఇస్తున్నాడు సీఎం. ఎల్ అండ్ టీ వాళ్లు మాకు చుట్టాలా..? మాకేమన్న వ్యాపార భాగస్వామ్యం ఉందా..? అని కేటీఆర్ నిలదీశారు. ఎల్ అండ్ టీ మీద పగ ఈరోజుది కాదు.. మేడిగడ్డ బరాజ్‌లో రెండు పిల్లర్లు సెవనెన్త్ బ్లాక్‌లో కుంగాయి. నాడు ఎల్ అండ్ టీ సంస్థను పిలిస్తే ముందుకు వచ్చి రాష్ట్ర ప్రజల మీద రూపాయి భారం పడకుండా మేం పునర్ నిర్మాణం చేస్తామని ముందుకు వచ్చారు. అది ఆయన కోపం. కాళేశ్వరం కూలేశ్వరం అయిపోయిందని చెప్పి మొత్తుకుంటే లాభం అయితదని అనుకుంటే.. భారం పడకుండా మేం కడుతామంటే మేం చేసిన చిల్లర పంచాయతీ బంద్ అయిపోతదని రేవంత్ రెడ్డి భావించారు. ఆ తర్వాత ఎయిర్‌పోర్టు మెట్రో రద్దు. ఎల్ అండ్ టీ మీద వరుసగా మేడిగడ్డ నుంచి మెట్రో దాకా వెంటాడుతూ వేధిస్తూ ఉన్నాడు. దాని మీద కక్ష గట్టి వెళ్లిపోయేలా చేసింది రేవంత్ రెడ్డినే. బాంబులేటి శ్రీనివాస్ రెడ్డికి ఎల్ అండ్ టీ అడ్డం వచ్చిందా..? ఇక్కడి కాంట్రాక్టుల్లో. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్‌లో ఎల్ అండ్ టీకి క్వాలిఫికేషన్ లేదట.. బాంబులేటి కంపెనీకి ఉందంట.. కక్ష గట్టి ఎల్ అండ్ టీని టెక్నికల్‌గా డిస్ క్వాలిఫై చేసి అవమాన పరిచి నేనున్నంత కాలం పని చేయకూడదని కక్ష కట్టి పంపించారు. వంత పాడకపోయినందుకు, రూ. 250 కోట్లు పెట్టి మేడిగడ్డ రిపేర్ చేస్తామని చెప్పినందుకు చివరకు ఈ రకంగా ఎల్ అండ్ టీని వెళ్లగొట్టిండు రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఎల్ అండ్ టీ సంస్థ వెళ్లిపోవడంతో ఇవాళ 15 వేల కోట్ల రూపాయాలు రాష్ట్ర ప్రజల నెత్తిమీద పడింది. సీఎం బ్లాక్ మెయిల్ రాజకీయాల వల్ల ఇది జరిగింది. మెట్రో నిర్వహణ నిమిత్తం ఎల్ అండ్ టీ సంస్థకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం 280 ఎకరాల స్థలం ఇచ్చింది. ఐటీడీఏ ఉద్యోగులకు జీతాల్లేవు కానీ.. ఈ రాష్ట్ర ప్రజల రూ. 15 వేల కోట్ల భారం మోపారు. పలు కంపెనీలు రాష్ట్రాన్ని వదిలిపెడుతున్నాయి. ఈ 22 నెలల కాలంలో రూ. 2 లక్షల 20 వేల కోట్ల అప్పు చేశారు రేవంత్ రెడ్డి అని కాగ్ చెప్పింది. ఎల్ అండ్ టీ వెళ్లిపోవడం వల్ల మరో 15 వేల కోట్ల అప్పు. ఈ అప్పును ఎవరు కడుతారు. ఆర్టీసీ కార్మికులకు. ఉద్యోగులకు డీఏ ఇచ్చేందుకు, పదవీ విరమణ ఉద్యోగులకు బెనిఫిట్స్‌కు, ఆరు గ్యారెంటీలకు పైసలేవు. కానీ చిల్లర రాజకీయాలకు పైసలు ఖర్చు పెడుతున్నారని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఎల్ అండ్ టీ వెళ్లగొట్టడం వెనుకా పెద్ద ఎజెండా ఉంది.. ఎల్ అండ్ టీకి అప్పగించిన 280 ఎకరాల మీద సీఎం కన్ను పడింది. అయితే అమ్ముకోవచ్చు.. లేదా ఇంకెవరికైనా వారికి దగ్గరగా ఉండే సంస్థలకు అమ్ముకోవచ్చు. ఇది సీఎం ఎత్తుగడ. అలాగే కొన్ని మాల్స్ ఉన్నాయి. వాటిని ఎవరెవరికి రాసుకుంటారో.. అడ్డగోలు దోపిడీకి ఎలా తెర తీస్తారో మీరందరూ చూస్తారు. చెప్పేటోళ్లకు లేదు కానీ రాసేటోళ్లకు అయినా ఉండాలి కదా..? పీపీపీ అంటే పబ్లిక్ ప్రయివేటు పార్టనర్‌షిప్ కదా.. మెట్రోను లీజుకు ఇచ్చింది.. ఓఆర్ఆర్, ఎయిర్‌పోర్టు కూడా లీజుకు ఇచ్చిందే. ఇవాళ రేవంత్ రెడ్డి నిర్వాకం 15 వేల కోట్ల అప్పు ప్రజల మీద రుద్దుతుంటే దాన్ని అందంగా రాస్తారు అని కేటీఆర్ మండిపడ్డారు.

### సీఎం రేవంత్ అహంకారం వల్లే ఎల్ అండ్ టీ వెళ్లిపోయింది

పెట్టుబడులకు స్వర్గధామంగా ఉన్న హైదరాబాద్ నుంచి ఆ సంస్థ వెళ్లిపోయిందంటే అది తెలంగాణ రాష్ట్రానికి మాయని మచ్చ అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. నిన్న రాష్ట్ర ప్రభుత్వం అత్యంత కీలకమైన నిర్ణయాన్ని చాలా బాధ్యతరాహిత్యంగా, ఆలోచనరహితంగా తీసుకుంటే.. అదేదో గొప్ప పని అన్నట్టు రాష్ట్ర ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ వార్తా పత్రికలు, ప్రసార మధ్యామాలు రాశాయి. తప్పుడు కథనాలు రాసిన పత్రికలకు, ప్రజలకు సమగ్రంగా చెప్పాలని ఈ మీడియా సమావేశం ఏర్పాటు చేసినట్లు కేటీఆర్ పేర్కొన్నారు. 2014లో మేం బాధ్యత తీసుకున్నప్పుడు మెట్రో పనులు కేవలం 25 శాతం మాత్రమే పనులు అయ్యాయి.. 2008లో వైఎస్సార్ సీఎంగా ఉన్నప్పుడు పబ్లిక్ ప్రయివేటు పార్టనర్‌షిప్‌లో మెట్రో కోసం టెండర్లు పిలిచారు. మెటాస్ సంస్థ వచ్చింది.. చాలా ఆశ్చర్యంగా పత్రికలు రాశాయి. ఈ సంస్థ ఉల్టా ప్రభుత్వానికి పైసలు ఇస్తదని రాశారు. మెట్రో లాభసాటి అని చెప్పడానికి ప్రయత్నించాయి. ఆ సంస్థ వెనక్కిపోయి ఎల్ అండ్ టీ టెండర్ తీసుకుంది. ఇది ప్రపంచంలోనే అతిపెద్దదైన పబ్లిక్ ప్రయివేటు పార్టనర్ షిప్ భాగస్వామ్యంతో ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం టెండర్ పిలిచి ఫైనల్ చేసి ఎల్ అండ్ టీకి అప్పగించింది అని కేటీఆర్ గుర్తు చేశారు. 2014లో రాష్ట్రం ఏర్పడే నాటికి పని మెట్రో పనులు 25 శాతం పూర్తయ్యాయి. కేసీఆర్ బాధ్యతలు తీసుకున్న తర్వాత.. ప్రజా రవాణను మెరుగుపరచాలని, ఐటీ ఉద్యోగులకు మేలు చేయాలనే ఉద్దేశంతో మెట్రోను త్వరితగతిన పూర్తి చేశారు. రాబోయే రోజుల్లో ఐటీ ఉద్యోగులు మూడు రెట్లు పెరుగుతారని, ఉజ్వల నగరంగా పెరుగుతుందని చెప్పి నాడు కేసీఆర్ మొత్తానికి 2017 నాటికి మెట్రో మొదటి దశ పూర్తి చేశాం. ప్రధానిని ఆహ్వానించి నవంబర్ 29న 2017న ప్రారంభించాం అని కేటీఆర్ తెలిపారు. ఆ తర్వాత కొవిడ్ వచ్చింది. ప్రజా రవాణా స్తంభించిపోయే పరిస్థితి. మళ్లీ ఎల్ అండ్ టీ వారు కంగారు పడ్డారు. వడ్డీ లేని రుణం ఇస్తామని చెప్పి.. 2070 దాకా నడపాలని ధైర్యం చెప్పి ప్రభుత్వం నుంచి సాఫ్ట్ లోన్ కింద రూ. 900 కోట్లు కేబినెట్ అనుమతితో ఇచ్చాం. ఎల్ అండ్ టీ ముందుకు పోయింది. పీక్ అవర్స్‌లో సరిపోవట్లేదు కోచ్‌లో పెంచండి అని అడిగారు. అందుకు అనుగుణంగా కోచ్‌లు కూడా పెంచామని కేటీఆర్ తెలిపారు. 69 కిలోమీటర్లు మెట్రోను పూర్తి చేశాం పాతబస్తీ మినహా. హైటెక్ సిటీ ఆవాస హోటల్ వద్దకే మెట్రో ఉంటే.. ఐటీ ఉద్యోగులను దృష్టిలో ఉంచుకుని దాన్ని రహేజా మైండ్ స్పేస్ వరకు పొడిగించాం. అర్థవంతంగా, ఆలోచనతో మెట్రోను పూర్తి చేశాం. రెండో అతిపెద్ద మెట్రో నెట్ వర్క్ దేశంలో రెండో అతిపెద్ద వ్యవస్థ మేం దిగిపోయ నాడు. ఇంకో పని చేశాం. దిగపోయే ఆరు నెలల ముందు.. మెట్రో నగరాల్లో ఎయిర్‌పోర్టుకు మెట్రో ఉందని ఆలోచన చేసి.. మైండ్ స్పేస్ నుంచి శంషాబాద్‌కు ఓఆర్ఆర్ వెంట టెండర్ పూర్తి చేశాం. శంకుస్థాపనం చేశాం. ఎల్ అండ్ టీ టెండర్ దక్కించుకుంది.. పనులు ప్రారంభించడమే మిగిలి ఉండే. ఓఆర్ఆర్ చుట్టూ మెట్రో రైలు కారిడార్‌కు స్థలం సేకరించి పెట్టారు వైఎస్సార్. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను దృష్టిలో ఉంచుకుని.. శంషాబాద్ వరకు ఎయిర్‌పోర్టు మెట్రో కోసం ప్రయత్నం చేశాం. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ప్రజా రవాణా మెరుగుపరచాలనుకున్నాం. శంషాబాద్‌లో ఉండే సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు కూడా ఇక్కడికి వచ్చి పని చేసుకునేందుకు ఆలోచన చేశాం.. 37 కిలోమీటర్ల ఎయిర్‌పోర్టు మెట్రోకు బీఆర్ఎస్ ప్రభుత్వం అంకురార్పణ చేసింది అని కేటీఆర్ గుర్తు చేశారు. 400 కిలోమీటర్ల మెట్రో విస్తరణకు కేసీఆర్ కేబినెట్ పచ్చజెండా ఊపింది. 160 కిలోమీటర్లు ఓఆర్ఆర్ చుట్టూ, ఇక మిగతాది భువనగిరి, సంగారెడ్డి, షాద్‌నగర్, కడ్తాల్ దాకా కేబినెట్ ఆమోదం ఇచ్చాం. దశల వారీగా చేస్తామని చెప్పాం. ప్రజా రవాణాకు అత్యంత ప్రాముఖ్యత ఇవ్వాలని నిర్ణయించుకున్నాం. మెట్రోను కాపాడుకుంటూ, విస్తరణకు ఏర్పాట్లు చేసుకుంటూ.. సమగ్రమైన ప్రణాళికతో ముందుకు పోయాం. ఈ ప్రభుత్వం వచ్చి రాగానే మొదట్టమొదటి నిర్ణయం.. ఎయిర్ పోర్టు మెట్రోను అనాలోచితంగా రద్దు చేశారు. ఈ పాటికి అయిపోయేది.. రెండేండ్లు దాని టర్మ్. కేటీఆర్ భూములు ఉన్నాయట అని పిచ్చి ఆలోచనలతో ఎల్ అండ్ టీకి దెబ్బ కొట్టారు. వాళ్లను వెళ్లగొట్టారు. అక్కడ్నుంచి రేవంత్ రెడ్డికి ఎల్ అండ్ టీకి పంచాయతీ మొదలైంది అని కేటీఆర్ గుర్తు చేశారు.

# కేసీఆర్‌ను కడిగిపారేసిన కాగ్

**హైదరాబాద్ :** కేసీఆర్.. తెలంగాణ ఉద్యమ నాయకుడిగా, ప్రత్యేక రాష్ట్ర సాధకుడిగా ప్రజల్లో మంచి గుర్తింపు ఉంది. ఇక పదేళ్తు తెలంగాణ ముఖ్యమంత్రిగా సమసర్ధవంతంగా పనిచేశారు. అనేక పథకాలు ప్రవేశపెట్టారు. రైతుబంధు, రైతుబీమా, పింఛన్లకు మంచి గుర్తింపు ఉంది. అయితే కేసీఆర్ పాలన అంతా మేడిపండు చందమే అని కాగ్‌స్పష్టం చేసింది. తొమ్మిదేళ్ల పాలనలోని డొల్ల తనాన్ని బయట పెట్టింది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిన నిర్ణయాలు, అప్పుల ఊబిలో కూరుకుపోయిన నిర్వహణ, ప్రజోపయోగ ప్రాజెక్టులపై నిర్లక్ష్యం వంటివి ఈ నివేదికలో ప్రధానంగా వెల్లడయ్యాయి. తొమ్మిదేళ్లలో తెలంగాణ బడ్జెట్‌లో రెవెన్యూ వ్యయం రూ.9.12 లక్షల కోట్లకు చేరింది, ఇందులో జీతభత్యాలు, పరిపాలన ఖర్చులు, రుణాల వడ్డీలు, చెల్లింపులు ప్రధాన భాగం. అకేసీఆర్.. తెలంగాణ ఉద్యమ నాయకుడిగా, ప్రత్యేక రాష్ట్ర సాధకుడిగా ప్రజల్లో మంచి గుర్తింపు ఉంది. ఇక పదేళు తెలంగాణ ముఖ్యమంత్రిగా సమసర్ధవంతంగా పనిచేశారు. అనేక పథకాలు ప్రవేశపెట్టారు. రైతుబంధు, రైతుబీమా, పింఛన్లకు మంచి గుర్తింపు ఉంది. అయితే కేసీఆర్ పాలన అంతా మేడిపండు చందమే అని కాగ్ స్పష్టం చేసింది. తొమ్మిదేళ్ల పాలనలోని డొల్ల తనాన్ని బయట పెట్టింది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిన నిర్ణయాలు, అప్పుల ఊబిలో కూరుకుపోయిన నిర్వహణ, ప్రజోపయోగ ప్రాజెక్టులపై నిర్లక్ష్యం వంటివి ఈ నివేదికలో ప్రధానంగా వెల్లడయ్యాయి. తొమ్మిదేళ్లలో తెలంగాణ బడ్జెట్‌లో రెవెన్యూ వ్యయం రూ.9.12 లక్షల కోట్లకు చేరింది, ఇందులో జీతభత్యాలు, పరిపాలన ఖర్చులు, రుణాల వడ్డీలు, చెల్లింపులు ప్రధాన భాగం. అదే సమయంలో, రాష్ట్ర అభివృద్ధికి కీలకమైన కేపిటల్ వ్యయం కేవలం రూ.2.55 లక్షల కోట్లతో సరిపెట్టారు. ఈ అసమతుల్యత రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దీర్ఘకాలిక అభివృద్ధిపై దృష్టి లేనట్లు చూపిస్తుంది. రెవెన్యూ వ్యయంలో 85% జీతాలు, సబ్సిడీలు, నిర్వహణ ఖర్చులకే సరిపోయింది, కొత్త ఆస్తుల సృష్టి పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది.కేసీఆర్ ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణను పాటించలేదు. దీంతో రాష్ట్ర అప్పులు భారీగా పెరిగాయి. 2014లో రూ.79,880 కోట్లుగా ఉన్న రాష్ట్ర అప్పు, 2023 నాటికి బడ్జెటరీ అప్పులు రూ.3.56 లక్షల




కోట్లకు, బడ్జెటేతర అప్పులు రూ.1.98 లక్షల కోట్లతో కలిపి మొత్తం రూ.5.07 లక్షల కోట్లకు చేరింది. జీఎస్‌డీపీలో గ్యారంటీ అప్పులు 10% మించకూడదనే నిబంధనను ఉల్లంఘిస్తూ, తెలంగాణ 15% దాటిన ఏకైక రాష్ట్రంగా నిలిచింది. ఈ అప్పులు కేవలం అభివృద్ధి కోసం కాక, నిర్వహణ ఖర్చుల కోసం కూడా తీసుకోవడం గాడితప్పిన ఆర్థిక వ్యవస్తకు నిదర్శనం.కేసీఆర్ పాలనలో కాళేశ్వరం సింహభాగం నిధులను మింగేసింది. మొత్తం కేపిటల్ వ్యయంలో రూ.లక్ష కోట్లు నీటిపారుదలకు, ప్రధానంగా కాళేశ్వరంపై ఖర్చు చేశారు. సీతారామ, పాలమూరు వంటి ఇతర ప్రాజెక్టులకు నామమాత్రంగా నిధులు కేటాయించారు. దక్షిణ తెలంగాణలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయి. కాళేశ్వరం బరాజు నిర్మాణంలో అవినీతి, నాణ్యతా లోపాలు రాష్ట్రానికి భారమయ్యాయి.కేసీఆర్ పాలనలో విద్య, వైద్య రంగాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయి. తొమ్మిదేళ్లలో విద్యపై కేవలం రూ.2,550 కోట్లు ఖర్చు చేయగా, వైద్య రంగంలో సంవత్సరానికి రూ.700 కోట్లు కూడా కేటాయించలేదు. తమిళనాడు, కర్ణాటక, కేరళ వంటి రాష్ట్రాలు కొత్త పాఠశాలలు, ఆసుపత్రులు, మెడికల్ కాలేజీల నిర్మాణంలో భారీ పెట్టుబడులు పెట్టాయి, కానీ తెలంగాణ వెనుకబడిపోయింది. గురుకుల విద్యాసంస్థలకు సొంత భవనాలు నిర్మించే ప్రయత్నం కూడా గాలికొదిలేశా రు. తెలంగాణలో పరిశ్రమలు, పెట్టుబడులపై దృష్టి సన్నగిల్లింది. గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు వంటి రాష్ట్రాలు పరిశ్రమల ప్రోత్సాహం ద్వారా ఉద్యోగాలు సృష్టించాయి, కానీ తెలంగాణలో నిజాం సుగర్స్, రేయాన్స్ వంటి సంస్థలు దుర్వినియోగంతో కుదేలయ్యాయి. ఇక రవాణా రంగంలో కేవలం రూ.19,948 కోట్లు ఖర్చు చేశారు, ఇది ఆంధ్రప్రదేశ్, గుజరాత్ వంటి రాష్ట్రాలతో పోలిస్తే చాలా తక్కువ. రహదారులు, పోర్టులు, లాజిస్టిక్స్ వంటి భవిష్యత్తు ఉపయోగకరమైన మౌలిక వసతులపై పెట్టుబడులు గణనీయంగా తగ్గాయి.మిషన్ భగీరథ కింద రూ.38 వేల కోట్లు, హౌసింగ్ కోసం రూ.13 వేల కోట్లు ఖర్చు చేసినట్లు చూపించినా, ఫలితాలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకం గొప్పలు చెప్పినా, అమలు నిరాశాజనకంగా సాగింది. ఇలాంటి పథకాలు ప్రచారానికి మాత్రమే పరిమితమయ్యాయి. విద్యుత్ రంగంలో రూ.21 వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పినా, అదనపు విద్యుత్ సామర్థ్యం చాలా తక్కువగా ఉంది. పవర్ ప్రాజెక్టులు, కారిడార్‌లు వంటివి పెద్దగా ఫలితాలను ఇవ్వలేదు.కేసీఆర్ పాలన తెలంగాణను ఆర్థిక గందరగోళంలోకి నెట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై అతిగా దృష్టి సారించడం, విద్య, వైద్యం, పరిశ్రమలు, రవాణా వంటి కీలక రంగాలను నిర్లక్ష్యం చేయడం, అప్పుల భారంతో రాష్ట్రాన్ని ఊబిలోకి నెట్టడం తదితర అంశాలను కాంగ్ స్పంగా వెల్లడించింది. తెలంగాణ స్వప్నం ఆర్థిక అస్తవ్యస్తతలో చిక్కుకున్న ఈ దశాబ్దం, రాష్ట్రానికి ఒక హెచ్చరికగా నిలిచింది. ఈ లోపాలను సరిదిద్దుకుని, ఆర్థిక క్రమశిక్షణతో ముందుకు సాగడం ఇప్పుడు తెలంగాణకు ఉన్న అతిపెద్ద సవాల్.

## ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలి

-మొదటిపేజీ తరువాయి

తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జీహెచ్‌ఎంసీ, హైడ్రాతో పాటు, ఎన్డీఆర్‌ఎఫ్, ఎస్డీఆర్‌ఎఫ్ బృందాలు సమన్వయంతో పనిచేయాలన్నారు. అన్ని విభాగాలను అప్రమత్తం చేయాలని సీఎస్‌కు తెలిపారు.

## ఉపాధి హామీ పథకంలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల పనులు

-మొదటిపేజీ తరువాయి

సుమారు రూ.27,630 వరకు ఆదాయం కలుగుతుంది. బేస్‌మెంట్ పనులకు 40 రోజులు, స్లాబ్ పనులకు 50 రోజులు ఉండేలా పనుల స్పష్టంగా నిర్ణయించారు. ఎంపీడీవోలు ముందుగా అర్హులైన లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేసి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారుల అనుమతి తీసుకోవాలి. ఆ జాబితాను గృహనిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్‌కు పంపాలి. ఉపాధి పనులు పూర్తయ్యాకనే ఇతర పనులు చేపట్టాలని ఆదేశించారు. ఇంటి నిర్మాణ పురోగతిని పూర్తిగా పర్యవేక్షించేందుకు మూడు దశల్లో ఫొటోలు అప్‌లోడ్ చేయాలి. ప్రారంభ దశలో, మధ్య దశలో, పూర్తి అయిన తర్వాత ఫొటోలతో పాటు లబ్ధిదారుల ఫొటో కూడా ఉండాలి. పనులు పూర్తయిన తర్వాత పంచాయతీ కార్యదర్శి ధృవీకరిస్తే మాత్రమే చెల్లింపులు జరుగుతాయి.
చెల్లింపుల వివరాలు, లబ్ధిదారుల జాబితాను పంచాయతీ నోటీస్ బోర్డుపై ప్రదర్శించాలి. అంతేకాకుండా.. ప్రత్యేక రిజిస్టర్ రెడీ చేసి సామాజిక తనిఖీల సమయంలో అందుబాటులో ఉంచాలి. ఈ నిర్ణయం వల్ల కూలీలకు పనులు లభిస్తాయి. జాబ్‌కార్డు కలిగిన లబ్ధిదారులు డబుల్ ప్రయోజనం పొందుతారు. నిర్మాణ పనులు ఆలస్యం కాకుండా వేగంగా పూర్తయ్యే అవకాశం ఉంది. ఇళ్ల నిర్మాణంలో ఉపయోగించే ప్రధాన పదార్థాలైన సిమెంట్, స్టీల్ జీఎస్టీని కేంద్ర ప్రభుత్వం తగ్గించింది. గతంలో జీఎస్టీ 28% ఉండగా.. ప్రస్తుతం 18%కు తగ్గించారు. ఈ నిర్ణయం వల్ల నిర్మాణ ఖర్చు బాగా తగ్గి, లబ్ధిదారులపై పడే ఆర్థిక భారం తగ్గనుంది. ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేయడం, సిమెంట్-స్టీల్ పన్ను తగ్గించడం వంటి చర్యలు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయడమే కాకుండా లబ్ధిదారులకు ఊరట దక్కనుంది.

## తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల జీవో విడుదల

హైదరాబాద్: తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల జీవో విడుదలైంది. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ.. జీవో విడుదల చేసింది. జీవో నెం.9ను ప్రభుత్వం విడుదల చేసింది. ఆర్టికల్ 40 ప్రకారం స్టేట్ పాలసీ మేరకు నిర్ణయం తీసుకుంది. జీవోలో సామాజిక న్యాయం అంశాన్ని ప్రభుత్వం ప్రస్తావించింది. బీసీ కులగణన ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లను కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు తెలంగాణ సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కులగణన సర్వేను అనుసరించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించింది. నూతన పీఆర్ చట్టానికి అసెంబ్లీ ఆమోదించిన సవరణలకు అనుగుణంగా డెడికేటెడ్ కమిషన్ సిఫార్సుల ప్రకారం వార్డు సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీపీ అధ్యక్షులు, జెడ్‌పీటీసీలు, జెడ్పీ చైర్మన్ పదవులకు రిజర్వేషన్లను ఖరారు చేసిన విషయం తెలిసిందే. ఎస్టీ, ఎస్సీ, బీసీలు ఇలా అన్ని కేటగిరీల్లో మహిళలకు 50 శాతం రిజర్వ్ చేశారు. షెడ్యూల్డ్ ఏరియాల్లో రిజర్వేషన్ సీట్లన్నీ కూడా ఎస్టీల జనాభా నిష్పత్తికి అనుగుణంగా, మొత్తం సీట్లలో 50 శాతానికి తగ్గకుండా చేశారు. ఈ ఏరియాల్లోని మండల అధ్యక్షుల పదవులన్నీ కూడా ఎస్టీలకే రిజర్వ్ చేశారు. జెడ్పీ చైర్‌పర్సన్ రిజర్వేషన్ల ఖరారును పంచాయతీరాజ్ కమిషనర్, మండల అధ్యక్షులు, జెడ్పీటీసీ స్థానాలను జిల్లా కలెక్టర్లు, మండలాల్లో ఎంపీటీసీ రిజర్వేషన్లను ఆర్డీవోలు ఖరారు చేశారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను 2011 జనాభా లెక్కల ఆధారంగా.. బీసీ రిజర్వేషన్లను కులగణన (ఎస్ఈఈఈపీసీ) సర్వే 2024 ప్రకారం పూర్తి చేశారు.


## తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా శివధర్ రెడ్డి నియామకం


తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా శివధర్ రెడ్డి నియమితులయ్యారు. ప్రస్తుతం ఇంటెలిజెన్స్ చీఫ్‌గా విధులు నిర్వహిస్తున్న శివధర్ రెడ్డిని డీజీపీగా నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఆయన అక్టోబర్ 1వ తేదీన బాధ్యతలు స్వీకరించనున్నారు. హైదరాబాద్‌లో జన్మించిన శివధర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తూలేకలాన్ గ్రామానికి చెందినవారు. ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు హైదరాబాద్‌లోనే అభ్యసించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఎల్‌ఎల్‌బీ పూర్తి చేసి కొంతకాలం న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. అనంతరం సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారు. 1994లో ఆయన ఐపీఎస్ సర్వీసులో చేరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏఎస్పీగా పలు జిల్లాల్లో పనిచేశారు. 2014-16 మధ్య తెలంగాణ రాష్ట్రానికి మొదటి ఇంటెలిజెన్స్ చీఫ్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 2016లో నయీం ఎన్‌కౌంటర్ ఆపరేషన్ ఆయన హాయంలోనే జరిగినట్లు తెలుస్తోంది. ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణ దళంలో భాగంగా యునైటెడ్ నేషన్స్ మిషన్ ఇన్ కొసావోలో కూడా శివధర్ రెడ్డి పనిచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏసీబీ అడిషనల్ డైరెక్టర్‌గా, డైరెక్టర్‌గా సేవలందించారు. 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆయన తిరిగి ఇంటెలిజెన్స్ చీఫ్‌గా నియమితులయ్యారు.

## బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు...?

**హైదరాబాద్ :** రాజకీయాలలో శాశ్వతంగా కొనసాగే స్నేహితులు.. శాశ్వతంగా కత్తులు దూసుకునే శత్రువులు ఉండరు అంటారు. ఈ వాక్యాలు బిజెపి, బీఆర్ఎస్ విషయంలో నిజం అయ్యాయేమోనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.. ఎందుకంటే జరుగుతున్న పరిణామాలు అదేవిధంగా ఉన్నాయని వారు అంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో గులాబీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని నిర్మించింది. గులాబి పార్టీ అధికారంలో ఉన్నప్పుడే మేడిగడ్డ ప్రాంతంలో రెండు పిల్లర్లు కుంగిపోయాయి. అదే ఏడాది జరిగిన ఎన్నికల్లో గులాబీ పార్టీపై మేడిగడ్డ తీవ్రమైన ప్రభావాన్ని చూపించింది. తద్వారా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.మేడిగడ్డ లోని రెండు పిల్లర్లు కుంగిపోయిన తర్వాత తెలంగాణ రాజకీయాలు సమూలంగా మారిపోయాయి. అప్పటిదాకా పై చేయిగా ఉన్న గులాబీ పార్టీ తగ్గిపోవడం మొదలుపెట్టింది. కాంగ్రెస్ పార్టీ ఊహించని విధంగా అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ఎత్తిపోతల పథకం విషయంలో విచారణకు ఆదేశించింది.. పీసీ ఘోష్ కమిటీని నియమించింది. ఈ కమిటీ ఇటీవల ప్రభుత్వానికి నివేదిక అందించింది. అందులో కెసిఆర్ చేసిన తప్పులను ప్రస్తావించింది. అయితే ఇక్కడే తెలివిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కేసును తేల్చాలని సిబిఐని కోరారు. రేవంత్ సిబిఐ ని కోరి రోజులు గడుస్తున్నప్పటికీ ఇంతవరకు ఈ విషయంలో కేంద్ర దర్యాప్తు సంస్థ అడుగుపెట్టలేదు. దీనిపై రేవంత్ ఆరోపణలు మొదలుపెట్టారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కాళేశ్వరం ఎత్తిపోతల పథకం విషయంలో చోటు చేసుకున్న అక్రమాలపై కేంద్ర దర్యాప్తు సంస్థ విచారణ జరపకుండా అడ్డు తగులుతున్నారని ముఖ్యమంత్రి ఆరోపించారు.సాక్షాత్తు ముఖ్యమంత్రి ఆరోపణలు చేసినప్పటికీ వాటి గులాబీ పార్టీ.. ఇటు కమలం పార్టీ నాయకులు ఖండించలేదు. ఈ పరిణామం ద్వారా ఆ రెండు పార్టీల మధ్య పరస్పర అవగాహన ఉందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.. మరోవైపు గులాబీ పార్టీ కూడా వ్యూహాత్మకంగా రేవంత్ రెడ్డి మీద ఆరోపణలు చేస్తోంది. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో రేవంత్ లాలూచీపడ్డారని.. తెలంగాణకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.. ఈ ఆరోపణలను అటు కాంగ్రెస్ పార్టీ.. ఇటు టిడిపి నాయకులు ఖండించకపోవడం గమనార్హం. ఇటు రెండు పార్టీలు.. అటు రెండు పార్టీలు పరస్పర అవగాహనతో పని చేస్తున్న నేపథ్యంలో కుమ్మక్కు అనే పదం తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ధ్వనిస్తోందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# టీజీ ఎస్పీడీసీఎల్ కార్యాలయంలో ఘనంగా దుర్గాదేవి అమ్మవారికి పూజలు






**శ్రీశ్రీదుర్గామాత ఆశీస్సులతో విద్యుత్ ఉద్యోగులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలి..**

**టీజీ ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్**

**హైదరాబాద్, సెప్టెంబర్26(సూర్యరేఖ)** శ్రీశ్రీశ్రీ దుర్గామాత ఆశీస్సులతో విద్యుత్తు ఉద్యోగులు, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని టీజీ ఎస్పీడీసీఎల్ సి.ఎం.డి ముషారఫ్ ఆకాంక్షించారు. శుక్రవారం శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా టీజీ ఎస్పీడీసీఎల్ కార్యాలయంలో నెలకొల్పిన శ్రీదుర్గామాత అమ్మవారికి సీఎండి ముషారఫ్, డైరెక్టర్లు నరసింహులు కృష్ణారెడ్డి శివాజీ,చక్రపాణి, లత,లు కలసి భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎండి ముషారఫ్ అలీ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యుత్ వినియోగదారులకు కోట్లాది రూపాయలు వెచ్చించి నిరంతర నాణ్యమైన విద్యుత్ సరఫరా అందిస్తోందని, ప్రజలు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు. హైదరాబాద్ మహానగరం వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో అందుకు అనుగుణంగా ఆధునిక పరిజ్ఞానంతో విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేయటానికి కృత నిశ్చయంతో ముందుకు వెళ్తున్నామన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు విద్యుత్ మౌలిక సదుపాయాలు మరింత మెరుగుపరిచేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



# అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి





**రాజేంద్రనగర్ నియోజకవర్గం బారాస ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి**

**రాజేంద్రనగర్, సెప్టెంబర్26(సూర్యరేఖ)** అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పి.కార్తీక్ రెడ్డి అన్నారు. దేవి నవరాత్రులలో పురస్కరించుకొని శుక్రవారం మైలార్ దేవ్ డివిజన్ పరిధిలోని పలు మండ పాలను ఆయన దర్శించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శ్రీలక్ష్మీదేవి రూపంలో అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులు అందరి పైన ఉండాలని ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని పి.కార్తీక్ రెడ్డి ఆకాంక్షించారు. దసరా ఉత్సవాలను ప్రజలు సంతోషంగా శాంతియుతంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో మైలార్ దేవ్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్, ఇతర నాయకులు ఉన్నారు.

# విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ

**చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలి..**

**మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్**





**రాజేంద్రనగర్, సెప్టెంబర్26(సూర్యరేఖ)** తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ దొరల రజాకర్ల అరాచకాలను ఎండగట్టేందుకు ఎంతగానో కృషి చేశారని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ అన్నారు శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ... చిట్యాల చాకలి ఐలమ్మ దొరల రజాకర్ల అరాచకాలను ఎండగడుతూ సామాజిక సమానత్వం కోసం స్వాతంత్ర్య సమరంలో అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన చాకలి ఐలమ్మ స్ఫూర్తిని ప్రపంచానికి తెలియజేసిన వీరనారిమని స్మరించుకుంటూ,ఆమె త్యాగాలు ఈ తరం యువతకు ప్రేరణగా నిలుస్తాయని,భూమి కోసం,భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ పోరాట స్ఫూర్తిని చాటిన వీరవనిత చాకలి ఐలమ్మ అని వ్యాఖ్యానించారు. వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు అన్నారు. భూమికోసం భుక్తి కోసం పోరాటం చేసిన వీర వనిత అని కొనియాడారు. ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరూ, స్ఫూర్తిగా తీసుకోవాలని, ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ధీర వనిత చాకలి ఐలమ్మ అని,రజాకర్ల ఆకృత్యాలను ఆగడాలను నిరసిస్తూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ముందు వరుసలో నిలిచిన మహనీయురాలు చాకలి ఐలమ్మ అన్నారు. సమాజంలోని బడుగు బలహీన వర్గాల ప్రజలను ఏకతాటిపైకి తీసుకు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు అక్కెం రాఘవేందర్ యాదవ్ మైసిరెడ్డి లక్ష్మిగూడ రజక సంఘం నాయకులు వేణుగోపాల్,ముత్యాల పందిరి మహేష్,నాని విష్ణు, ఆపో్క రాజు ముత్యాల పందిరి మల్లేష్, మహేష్,నరేష్ యాదవ్ భూదేవి సరిత అరుణరెడ్డి సుగుణ రెడ్డి,కృష్ణ ముదిరాజ్, జె.సునీల్ విష్ణు రాఘవేందర్ జంగయ్య,రిషి,అశోక్ కుమార్ బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సంపాదకీయం

# ప్రాచీన చారిత్రక సాక్ష్యాల ఆత్మఘోష

అవి భక్త కరీంనగర్ జిల్లా గత కీర్తికి ప్రాచీన చరిత్రకు నిలువుటద్దంగా నిలిచి ఉంది. రాష్ట్ర పురావస్తు శాఖ విశ్రాంత డైరెక్టర్ డాక్టర్ వి. వి. కృష్ణ శాస్త్రి అపురూప పరిశోధనల ఫలితంగా, జిల్లా పాక్చరిత్ర 50వేల సంవత్సరాలకు పూర్వం ఉన్నదని రుజువైతే, అది సామాన్యమైన విషయమేమీ కాదు. గౌతమి నదీ దక్షిణ తీరమున పరి వ్యాప్తమై ఉన్న, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో, ఉత్తర దక్షిణ భారతీయులకు, సేతువై నిలిచిన ఈ ప్రాంత నాగరికత, కాల ప్రవాహంలో కొట్టుకుని పోయినా, ఉత్సాహ వంతులైన చారిత్రక పరిశోధకుల అవిరళ కృషి ఫలితంగా కథలుగా, గాథలుగా, నోళ్లలో, రాళ్లలో, ఆకులలో, రేకులలో అక్కడక్కడ నిక్షిప్తమై యున్న చరిత్ర కొంతవరకు వెలుగు లోనికి రాగలిగింది. చరిత్రలో ఆంధ్రులకు లభించినంత వరకు, శాతవాహనులు మొట్ట మొదటి రాజ వంశం అనీ, అదీ మహారాష్ట్రలోని పైఠానో లేక నాసిక ప్రాంతము అనుకుంటే కాదని, అంతకుముందే పురాణాలలో పేర్కొనబడిన ఆంధ్ర భృత్యులని, తొలి ఆంధ్ర ప్రభువుల సేవకులనే విషయం, కోటిలింగాల తవ్వకాలలో బయల్పడడం విశేషం. కరీంనగర్ జిల్లాలోనే శాతవాహనుల మూలపురుషులకు ఆవాస స్థానమని చారిత్రక పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. క్రీస్తుపూర్వం శతాబ్దాల క్రితమే ఆంధ్ర రాజ్యం, శాతవాహనుల ఏలుబడిలో వర్ధిల్లిన, వారి అభిమాన పాత్రమైన బౌద్ధమతం, ఈ ప్రాంత ప్రజల ఆరాధ్య మత మై విరాజిల్లింది. ప్రాచీనమైన ప్రతి గ్రామం పేరులో ప్రతి నిర్మాణ కౌశలంలో, ప్రతి కట్టడం లో వస్తువులు, మట్టి పాత్రలు, మతంతో పెన వేసుకున్న చరిత్ర పలుకుతుంది. శాతవాహన చక్రవర్తుల ఛత్రచ్ఛాయలలో, బౌద్ధమతం విస్తరించి, శాంతి అహింసలు, విశ్రమించిన ఈ ప్రాంతాల్లో, నాటి ప్రజల ఆరాధ్యాలైన స్థూపాలు, శిల్పాలు, కట్టడాలు, తవ్విన చోటల్లా దర్శనమిస్తూ, వెలకట్ట లేని వేల సంవత్సరాల చరిత్రకు, మౌన సాక్షీ భూతాలుగా నిరాదరణ నీడలో మగ్గుతూ, తమ దుస్థితికి చింతిస్తూ, అనాసక్తులైన, అధికారుల, ప్రజా ప్రతినిధుల అశ్రద్ధ, నిర్లక్ష్యానికి క్రుంగి కృశిస్తు, ఆయువు తీరకముందే అస్తమిస్తున్నాయి. నిన్నటి వరకు ఆలనా పాలనా కరువై "బుద్ధం శరణం గచ్ఛామి" అంటూ దీనంగా విలపించిన ధర్మపురి నియోజక వర్గం లోని పాషాయిగాం బౌద్ధ స్తూపం, ఒక కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా మూలమట్టం అయింది. క్రీస్తు పూర్వం ఆరవ శతాబ్దంలో గంగా మైదానం ప్రాంతాలలో బౌద్ధమత వ్యాప్తి జరిగినా, అశోకుని కాలం కన్నా ముందే ప్రవేశించిన బౌద్ధమతం, శాత వాహనుల హయాంలో విశేష ఆదరణ పొందింది. అవిభక్త కరీంనగర్ జిల్లాలో మూడు ప్రాచీన బౌద్ధ కేంద్రాలు ఉండేవి. వాటిలోని ధర్మపురి సమీప క్రీస్తుపూర్వం 200 సంవత్సరాల సంబంధిత పాశాయిగాం బౌద్ధ స్థూపానికి విశేష ప్రాధాన్యత ఉండేది. దీనికి 6 వృత్తాకారపు పలకలు ఉండేవి. వీటిపై ఒక పద్మం, ఏనుగు బొమ్మలు, స్థూపానికి ఇరువైపులా, స్తం భాకృతులు కలిగియున్న ఆ స్తూపం రెండవ శతాబ్దానికి చెందినదిగా "దూళికట్ట స్థూపం కన్నా ప్రాచీనమైనదిగా", "జిల్లాలోని మొట్టమొదటి రాతి కట్టడం"గా చరిత్రకారులు రుజువు పరిచారు. క్రీస్తు పూర్వం రెండవ శతాబ్దం "నాగ సింపీయకాయ, జమజో రాగ బ్రహ్మ లేఖలు", స్తూపం వద్ద లభ్యమైనాయి. శాతవాహనుల తొలి రాజధాని అయిన కోటిలింగాలకు మూడు కిలోమీటర్ల దూరంలో, ప్రస్తుత రాయపట్నం - కరీంనగర్ రాష్ట్ర రహదారిని ఆనుకుని, పాశాయిగాం గుట్టపై చెన్న పూస అనే ఆచార్యుడు, బౌద్ధ స్థూపాన్ని నిర్మించినట్లు, సుప్రసిద్ధ బౌద్ధ ఆచార్యుడు దిఙ్నాగుడు, ఈ ప్రాంతం వాడేనని, చైనా యాత్రికుడు హ్యూన్ త్సాంగ్ ఏడవ శతాబ్దంలో తన గ్రంథంలో పేర్కొన్నాడు. రాష్ట్ర పురావస్తు శాఖ మాజీ డైరెక్టర్ వి.వి. కృష్ణ శాస్త్రి శాతవాహన కళా ఉత్సవాల సందర్భంగా, 2002 జనవరి 21న కరీంనగర్లో ప్రధాన ప్రాసంగికునిగా ప్రకటించడాన్ని బట్టి, పాషాయిగాం బౌద్ధ స్తూప ప్రాధాన్యత స్పష్ట మౌతుంది. ఇంతటి ప్రాచీన చారిత్రక ఆధారమైన బౌద్ధ స్తూపం, రాష్ట్ర రహదారి రోడ్డు నిర్మాణంలో, కాంట్రాక్టర్ అయిన ఇర్కాన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ నిర్లక్ష్యానికి అనవసరంగా, అకారణంగా బలియై, 1999 డిసెంబర్ 25వ తేదీన నేల కూల్చ బడింది. ఆ తర్వాత ముక్కలైన ఆ స్తూప పలకలను చేర్చి, జిల్లా కేంద్ర పురావస్తుశాఖ మ్యూజియంలో భద్రపరిచి, తిరిగి స్థాపించడం జరిగింది. తత్ఫలితంగా పాశాయిగాంకు చెందిన బౌద్ధ స్తూపం, కనుమరుగై ఈ ప్రాంతం, చరిత్ర పుటల్లో నుంచి తొలగించ బడి, ప్రాచీనత్వాన్ని కోల్పోయింది. అలాగే జూలపల్లి మండలంలోని క్రీస్తు పూర్వపు రెండవ శతాబ్దికి చెందిన హుస్సే నియా వాగు - చిన్న వాగుల సంగమ స్థానంలో 47 శిల్పాలంకృత పలకలచే శోభితమై, ఐదు పడగల "ముచిలింద నాగం" బోధివృక్షం మహాభినిష్క్రమణం చెక్కబడిన దూళికట్ట స్థూపం విశేష ప్రాధాన్యతను కలిగి ఉంది. "కాలచక్ర నిర్వహణ"కై దూళికట్ట నుండి అపురూప ఫలకాలను, అమరావతికి కొద్దికాలం క్రితం అవిభక్త రాష్ట్రంలో తరలించారు. కోటిలింగాల ధూళికట్ట మరియు మీర్జంపేట మానేరు తీరాన చారిత్రక శిల్పాలను, స్తూపాలను, కోటలను, పరి రక్షించేందుకు నాటి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 38 లక్షలకు పైగా నిధులు అర్ధాంతరంగా మళ్లించ బడినాయి. ప్రాచీన కట్టడాలు, బౌద్ధ స్థూపాలు, ఆరామాలు, శిల్పీకరించిన అపురూప కళాకృతులు, ఈనాటి వారికి ప్రధానంగా చరిత్ర అంటే గౌరవం లేని సరైన అవగాహన లేని, పాలక అధికార వర్గాలకు తెలియక పోవచ్చు కాని, వాటి ప్రాశస్త్యానికి, వేల సంవత్సరాల వెలకట్టలేని, చారిత్రక నేపథ్యం ఉందన్న యతార్థాన్ని విస్మరించ రాదు. ఒకవైపు ప్రాచీనమైన బౌద్ధ వ్యాప్తికి సంబంధించిన, ఈ ప్రాంత చరిత్ర మరుగున పడుతుండగా... మరో వైపు ప్రాచీనత్వానికి ఆనవాళ్లు అయిన, అపురూప చారిత్రక సాక్ష్యాలను కనుమరుగు చేస్తుంటే, వారి ఆత్మ ఘోష వినిపిస్తుంటే, భారతీయ పురాతత్వ విభాగం ప్రపంచ పౌరుల ముందు తలదించు కోవాల్సిన దుస్థితి. గొప్పలు చెప్పుకోవడం కాదు గొప్పలు నిలబెట్టుకోవడమే గొప్ప తనం.

# ఈవీఎంలకు కట్టు దిట్టమైన భద్రత





**నారాయణపేట,సెప్టెంబర్26 /(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా కేంద్రంలో ఈవీఎంలు భద్రపరిచిన గోదాము కట్టు దిట్టమైన భద్రత మధ్య ఉందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్ స్టాండ్ ముందు గల ఈవీఎం గోదాములోని ఈవీఎంలను త్రైమాసిక తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్,జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనుతో కలిసి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించారు. ఈవీఎంల రక్షణ,భద్రతకు సంబంధించిన ఏర్పాట్లపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ...ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల ప్రకారం ఎప్పటికప్పుడు ఏవీఎం వీవీ ప్యాట్ ల గోదామును తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు ఆమె వె ల్లడించారు. అందులో భాగంగానే గురువారం ఈవిఎం గోదామును త్రైమాసిక తనిఖీ చేయడం జరిగిందన్నారు. గోదాములో ఏర్పాటుచేసిన కార్బన్ డైఆక్సైడ్ ఎక్స్టింగ్ ష ర్స్ కాల పరిమితి ముగిసినట్లు గుర్తించిన కలెక్టర్ వాటి స్థానంలో కొత్త వాటిని అప్పటికప్పుడే తెప్పించి గోదాములో పెట్టించారు. గోదాము ప్రహరీ గోడ కింది భాగం రంధ్రాలుపడటం గమనించిన కలెక్టర్ వెంటనే ఆర్ అండ్ బీ-డీ ఈని పిలిపించి మరమ్మతు చేయించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సీసెక్షన్ అధికారులు అఖిల ప్రసన్న,రాణి దేవి,బీఆర్ఎస్ నాయకులు సుదర్శన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు సలీం, బిజెవైఎం నగర అధ్యక్షుడు జాజాపూర్ మణి శంకర్,టీడీపీ నాయకుడు రాఘవచౌదరి,బిఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీ నేతలు చాకలి ఐలమ్మకు ఘన నివాళులు..



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్26(సూర్యరేఖ)** నాంపల్లి ప్రాంతంలోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ విరవనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజ్యసభలు,ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్.కే.లక్ష్మణ్,ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధ మల్ల ఆనంద్ గౌడ్,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయం సహకారదర్శి ప్రభు పూజారితో పాటు పలువురు రాష్ట్ర జిల్లాల నాయకులు పాల్గొని ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ మహిళలకు ఆదర్శనీయమని,ఆమె పోరాట తత్వాన్ని కొనియాడారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన కార్పొరేటర్ శాంతిసాజన్ శేఖర్



**ఉప్పల్,సెప్టెంబర్26(సూర్యరేఖ)** నాచారం డివిజన్ కు చెందిన కట్ట ఎల్లేష్ అనారోగ్యంతో ప్రైవేటు హాస్పిటల్ లో వైద్యం చేయించుకోగా ఆయన ఖర్చులో సీఎంఆర్ ఎఫ్ ద్వారా రూ.60 వేలు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మంజూరు చేయించడం జరిగింది. శుక్రవారం మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ కట్ట ఎల్లేష్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...సిఎంఆర్ ఎఫ్ పథకం కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మంజూరు చేయిస్తూ అందజేస్తున్నారని వివరించారు. సి.ఎం.ఆర్.ఎఫ్ పథకం పేదలకు వరం లాంటిదని దాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రమోద్,భాను పాల్గొన్నారు.

## ఘనంగా చిట్యాల చాకలి ఐలమ్మ130వ జయంతి వేడుకలు..



**నిజాంపేట,సెప్టెంబర్26(సూర్యరేఖ)** మండల కేంద్రంలో శుక్రవారం రజక కులస్తుల ఆధ్వర్యంలో చిట్యాల చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రజక కుల సంఘం అధ్యక్షులు శివకుమార్ మాట్లాడుతూ...భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. మా రజక కులస్తుల ముద్దు బిడ్డ అయినటువంటి చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తామని నిజాంపేటలో ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు మెదక్ డైనమిక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు బూరుగుపల్లి రాజు మామిడాల లింగం,బాలయ్య, పర్శరాములు రాజయ్య బాబు పర్శరాములు లక్ష్మి రాజవ్వ తీర్మాలయ్య రామకృష్ణ లక్ష్మణ్ రాజవ్వ లక్ష్మి,రజక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## న్యూగంగానగర్ లోని శ్రీశ్రీశ్రీ కనకదుర్గ దేవాలయంలో ఘనంగా కుంకుమ అర్చన పూజలు





**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్26(సూర్యరేఖ)** జియాగూడ డివిజన్ పరిధి న్యూగంగానగర్ లోని గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ కనకదుర్గ దేవాలయం దసరా పర్వదినంను పురస్కరించుకొని దేవి నవరాత్రులను సందర్భంగా 5వ రోజు అమ్మవారి అవతారము మహాలక్ష్మి దేవి రూపంలో భక్తులకు దర్శన మిచ్చింది. 11గం.లకు శ్రీలలిత సహస్ర నామ కుంకుమ అర్చన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవాలయ కమిటీ అధ్యక్షులు అల్లే రవికుమార్,ఆలయం కమిటీ సభ్యులు పాల్గొని అమ్మవారికి సేవలందించడం జరిగినది.

## కలెక్టరేట్ లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు..





**నారాయణపేట,సెప్టెంబర్26(సూర్యరేఖ)** వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో శుక్ర వారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్ లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నా యక్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వార్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేందర్ గౌడ్,కలెక్టరేట్ ఏవోజ యసుధ,డీపీఆర్ ఓ ఎం.ఏ.రషీద్,సీపీఓ యోగానంద్ జిల్లా వెనుక బడిన తరగతులశాఖ ఉద్యోగులు,వసతి గృహ వార్డెన్లు కలెక్టరేట్ ఉద్యోగులు రజక సంఘం అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖర్ సాయిబన్న పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కడంపల్లి రఘుసాయిలు సభ్యులు చంద్రశేఖర్ చంద్రశేఖర్ శేషు అశోక్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ పరిసర ప్రాంత ప్రజలకు టిఎస్ఆర్ టిసి సంస్థ వారి గొప్ప శుభవార్త ..

**దసరా పండుగ సందర్భంగా ఆర్టీసీ ప్రయాణికులకు బంపర్ ఆఫర్..**



**నిజాంపేట,సెప్టెంబర్26(సూర్యరేఖ)** ఈనెల 27వ తేదీ శనివారం నుండి అక్టోబర్ 6 తేదీ సోమవారం వరకు మెదక్ సికింద్రాబాద్ డీలక్స్ బస్సులలో ప్రయాణించిన ప్రయాణికుల వారి ప్రయాణం ముగిసిన తరువాత టికెట్ వెనకాల వారి యొక్క పేరు ఫోన్ నెంబర్ రాసి మెదక్ కొత్త బస్టాండ్ నర్సాపూర్ బస్టాండ్ జేబీఎస్ బస్టాండ్ లో మెదక్ ప్లాట్ఫారం దగ్గర ఏర్పాటు చేసినటువంటి గిఫ్ట్ బాక్స్ లలో వెయ్యాలి. ఈ గిఫ్ట్ బాక్స్ లలో వచ్చిన టికెట్స్ అన్ని మన మెదక్ రీజినల్ ఆఫీస్ సంగారెడ్డి నందు డ్రాతీసి ముగ్గురు విజేతలను ఎంపిక చేయబడుతుంది. మొదటి బహుమతి రూ 25వేలు,రెండవ బహుమతి రూ.15వేలు,మూడవ బహుమతి రూ.10వేలు, దసరా పండుగ సంద ర్భంగా మెదక్ జేబీఎస్ రూట్ లో మెదక్ డిపో డీలక్స్ బస్సులలో ప్రయాణించండి మీ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని ఆర్టీసీ అధికారులు తెలిపారు.

## ఉద్యమాల ఊపిరి దేశసేవకు అంకితమైన కొండాలక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహం కార్వాన్ ఏర్పాటు చేయాలి



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్26(సూర్యరేఖ)** నిజాం నవాబు నిరంకుశ పాలనపై అలుపెరగని పోరాటం చేసి,విశాలాంధ్రను తీవ్రంగా వ్యతిరేకించి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మూడు దశల ఉద్యమాలకు ఊపిరిలూది,దేశసేవకు అంకితమైన ఉద్యమాల ఊపిరిగా వితం సాగించిన పూజ్య కొండాలక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహాన్ని కార్వాన్ లో ఏర్పాటు చేయాలని కార్వాన్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్,పద్మశాలి యువజన సంఘ మాజీ అధ్యక్షులు ముత్యాల భాస్కర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముత్యాల భాస్కర్ మాట్లాడుతూ... కార్వాన్ నాంపల్లి నియోజకవర్గంలతో చుట్టూ ప్రక్కల ప్రాంతాల్లల్లో కొండాలక్ష్మణ్ బాపూజీ వారసత్వం పుణికి పుచ్చుకున్న పద్మశాలి కుల భాంధవులు అధిక సంఖ్యలో ఉన్నారని అన్నారు. ముఖ్యమంత్రి పూజ్య రేవంత్ రెడ్డి చొరవ చూపి ఆయన పేరు కార్వాన్ ప్రాంతంలో చిరస్థాయిగా ఉండేటట్టు కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహాన్ని కార్వాన్ లో ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం పూనుకోవాలని,కార్వాన్ లోని పద్మశాలి కుల భాంధవులు ప్రముఖులు పూజ్య కొండాలక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటులో సహాయ సహకారాలు అందించాలని ముత్యాల భాస్కర్ కోరారు.

## నాచారంలో దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,సెప్టెంబర్ 26(సూర్యరేఖ)** దేవి శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా నాచారం మహంకాళ మ్మ దేవాలయంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు పరమేశ్వర్ రెడ్డిని ఘనంగా సత్కరించా రు. అమ్మవారి ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరిపై మెండుగా ఉండాలని,ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆయన కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో మహంకాళి దేవాలయ ఈఓ.వెంకన్న,కృష్ణ రెడ్డి ప్రకాష్ రెడ్డి,మెతుకు శ్రీనివాస్ రెడ్డి,రామ్ రెడ్డి మహేష్ యాదవ్,మామిడాల సంతోష్ రెడ్డి నెమలికొండ సునీల్ రెడ్డి,ఉమా,బాలరాజ్,కృష్ణ దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన ప్రజాసేవే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం

## గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఇచ్చిన హామీ ప్రకారం మల్లాపూర్ ఎస్సీ బస్తీలో భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తి..





**ఉప్పల్,సెప్టెంబర్ 26(సూర్యరేఖ)** మల్లాపూర్ డివిజన్ ఎస్సీ బస్తీలో గతంలో బస్తీ బాట కార్యక్రమంలో ఇచ్చిన మాట ప్రకారం భూగర్భ డ్రైనేజీ పనులను ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో శుక్రవారం పూర్తి చేసామని ప్రజలకు స్వచ్ఛమైన పాలనను అందించడమే కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన ప్రధాన లక్ష్యం అని గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ అన్నారు.బస్తీ బాట కార్యక్రమంలో తన దృష్టికి వచ్చిన సమస్యలను దాదాపు 80 శాతం పనులను పూర్తి చేశామని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా బస్తీ వాసులు నెమలి అనిల్ కుమార్ ని ఆత్మీయంగా సత్కరించి హర్షం వ్యక్తం చేయడం జరిగింది.కార్యక్రమంలో బస్తీ వాసులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు స్థానిక యువకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర బైక్ దొంగల ముఠా అరెస్ట్







డిఎస్పి నల్లపు లింగయ్య..

**నారాయణపేట,సెప్టెంబర్26(సూర్యరేఖ)** ముగ్గురు నిందితులు రాత్రి వేళలలో ఇంటి ముందర పార్కు చేసిన బైక్లను దొంగతనం చేసి,ఇతర రాష్ట్రాల్లో గుర్తుతెలియని వ్యక్తులకు తక్కువ రేటుకు బైకులను అమ్మి అక్రమలాభాలు పొందుతూ..ఆ డబ్బులను విలాసవంతంగ జల్సాలు చేస్తుంటారని, అట్టి నిందితులను మక్తల్ పోలీసులు పట్టుకుని రిమాండ్ కు తరలించారు. ఈ మేరకు పత్రికా సమావేశంలో డిఎస్పి ఎన్.లింగయ్య వివరాలు వెల్లడించారు.మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ రెహమానియ కాలనీలో ఇంటి ముందు పార్కు చేసిన బైకు దొంగతనానికి గురైందని బిలాల్ ఉర్ రెహమాన్ ఫిర్యాదుపై కేసు నమోదు చేశారు.జిల్లా ఎస్పీయోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు,డిఎస్పి ఎన్.లింగయ్య పర్యవేక్షణ లో మక్తల్ సీఐ రామ్ లాల్,ఎస్ఐ భాగ్యలక్ష్మిరెడ్డి, లు దర్యాప్తు ప్రారంభించగా శుక్రవారం మక్తల్ శివారులో వాహనాల తనిఖీలలో ఇద్దరు వ్యక్తులు రెండు షైన్ బై క్లను తీసుకొని పోతుంటే అనుమాన స్పదంగా కనిపిస్తే పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి విచారించారు.ఏవన్ కుంచీ కోరం ఎల్లప్ప తండ్రి ప్రసాద్ మారుతినగర్ ఖైరతాబాద్ హైదరాబాద్ చెందిన వ్యక్తి,ఏటు సన్న దుర్గప్ప అలియాస్ దుర్గేష్ తండ్రి గంగప్ప ఏ 3 షంషుద్దీన్ తండ్రి మహమ్మద్ వాజిద్ బైక్ మెకానిక్ బసవేశ్వర్ నగర్ సోలాపూర్ యాద్గిరి కర్ణాటక. వీరు



రాత్రివేళలో ఇంటి ముందు ఉన్న బైకులను తాళాలు విరగగొట్టి ఈ జీగా బైకులను దొంగతనం చేసి ఏ3 ద్వారా బైకుల ను అమ్మి డబ్బు సంపాదించేవారు.వీరు బ్లాక్ కలర్ షైన్ బండ్లను ఎక్కువగా దొంగతనలు చేశారని వీరు మక్తల్ మరికల్ కృష్ణా ఐజ సైఫాబాద్ హైదరాబాద్ లో పలు బైకులు దొంగతనం చేశారని ఒప్పుకున్నారని, వారి వద్ద నుండి 05 షైన్ బైక్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని వాటి విలువ సుమారు 04 లక్షలు ఉంటుందని అట్టి బైక్లను స్వాధీనం చేసుకుని ముగ్గురు నిందితులను రిమాండ్ కు తరలించడం జరిగిందని డిఎస్పి తెలిపారు.అలాగే ప్రజలు రాత్రి వేళ్లలో తమ వాహనాలను సురక్షిత ప్రదేశాలలో పార్కు చేయడంతో పాటుడబల్ లాక్స్ సిస్టం వంటి జాగ్రత్తలుతీసు కోవాలని డిఎస్పి లింగయ్య తెలిపారు.ఈ కేసులో బాగా పని చేసిన పోలీస్ అధికారులు మక్తల్ సీఐరాం లాల్,ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి,కృష్ణ,ఎ స్పైనవీద్,క్రైమ్ పోలీసులు,ఏఎస్ఐ శంకరయ్య పిసిలు అశోక్ శ్రీకాంత్ శశిధర్, భరత్ సంపత్లను అభినందించి,త్వరలో రివార్డు ఇవ్వ దం జరుగుతుందని,డిఎస్పి తెలిపారు.

# నందిగామ,రాంపూర్ గ్రామాలలో కొలువు దీరిన దుర్గమ్మ

**నిజాంపేట,సెప్టెంబర్26(సూర్యరేఖ)** మండల పరిధిలోని నందిగామ గ్రామంలో శ్రీదుర్గా మాత కమిటీ 14వ వార్షికోత్సవంలో భాగంగా గురువారం దుర్గమ్మ అమ్మవారు కాత్యాయనీ దేవి అవతారంలో దర్శనమిచ్చారు.కమిటీ సభ్యులు దుర్గామాతకు 75రకాల స్వీట్ పదార్థాలు నైవేద్యంగా సమర్పించామన్నారు. అలాగే రాంపూర్ గ్రామంలో శ్రీదుర్గా యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కుష్మాండ దేవిరూపంలో దర్శనం ఇవ్వగా అమ్మవారికి 108రకాల ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు. ఈసారి దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా





నందిగామలో 14 మంది మొట్ట మొదటిసారిగా దుర్గామాత మాలాధారణ భక్తులు మాల ధరించి దుర్గాదేవికి పాత్రలయ్యారని తెలిపారు.ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ,శ్రీదుర్గా యూత్ అసోసియేషన్ సభ్యులు, స్వాములు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళులు అర్పించిన ఉప్పల్ కాంగ్రెస్ నేతలు..




**ఉప్పల్,సెప్టెంబర్26 (సూర్యరేఖ)**వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా రామంతపూర్ చిన్న చెరువు దగ్గర ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి,పిసిసి యూత్ మాజీ జనరల్ సెక్రెటరీ గడ్డం రవికుమార్ రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడబోయిన గిరిబాబు ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఏబ్లాక్ జనరల్ సెక్రెటరీ సూర్వి మురళిగౌడ్ విశ్వకర్మ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బిక్షపతిచారి టి.ప్రవీణ్ కుమార్,రామంతపూర్ రజక సంఘం సభ్యులు ఈ సందర్భంగా జనం పల్లి వెంకటేశ్వర్ రెడ్డి,గడ్డం రవికుమార్ తవిడబోయిన గిరిబాబు,లు నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట ప్రతిభను ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన అవసరం ఉందని అన్నారు.ఆమె ఉద్యమ స్ఫూర్తి వల్లే స్ఫూర్తి వల్లే తెలంగాణ ఉద్యమం కొనసాగిందని స్పష్టం కొనసాగిందని స్పష్టం చేశారు.చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ఎమ్మెల్యే రాజాసింగ్ చేతుల మీదుగా ఉచిత ఆరోగ్యశిబిరం ప్రారంభోత్సవం..




**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్ 26(సూర్యరేఖ)** గోషామహల్ డివిజన్లో గల చందన్వాడి సమాజ్ యందు డిప్యూటీ డి,ఎం,ఓహెచ్ శషికళ పర్యవేక్షణలో ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.30 వరకు ఘనంగా ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పాల్గొని ప్రారంభించారు.జిల్లా ఆసుపత్రి వివిధ విభాగం నుండి డాక్టర్లు వచ్చి ఆరోగ్య శిభిరంలో సేవలు అందించారు.భారీగా తరలివచ్చిన ప్రజలు ఉచిత వైద్య శిబిర సద్వినియోగం చేసుకున్నారని,అవసరమైన వారికీ రక్త పరీక్షలు నిర్వహించడం జరిగిందని,వైద్యుల సూచనల మేరకు ఉచిత మందులు సరఫరా చేయడం జరిగింది,ఆశ వర్కర్లు ఏ.ఎన్.ఎంలు,డేటా ఎంట్రీ ఆపరేటలు,స్టాఫ్ నర్స్ లు పాల్గొని రోగులకు సహాయ సహకారాలు అందించారు.ఈ కార్యక్రమంలో రాజేష్ కోయల్కర్,సోమరాజ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు



**ఉప్పల్, సెప్టెంబర్26(సూర్యరేఖ)** రజక సేవ సంఘం రామంతపూర్ వారి ఆధ్వర్యంలో నిజాం నిరంకుశ పాలన,రజాకార్ల రాక్షసత్వం,వెట్టి చాకిరి విముక్తి కోసం,భూమి కోసం,భుక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని రామంతపూర్ లోని రజక సంఘం ఎదురుగా ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి ముఖ్యఅతిథిగా రామంతాపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు విచ్చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో రామంతపూర్ రజక సేవా సంఘం అధ్యక్షులు దానయ్య,గౌరవ అధ్యక్షులు బొడ్డుపల్లి రవి,ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి జిత్తు ట్రెజరర్ బొడ్డుపల్లి సత్యనారాయణ కృష్ణ శంకర్ ఆనంద్ ముత్యం చిన్న శంకర్ భీమేష్ శ్రీను లింగం రాజేష్ బిక్షపతి బాలరాజ్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారావుపేట రహదారిపై బీఆర్ఎస్ నాయకుల ధర్నా..



**బెల్లంపల్లి,సెప్టెంబర్27(సూర్యరేఖ)** కాసిపేట మండలం ధర్మారావుపేట గ్రామంలో వర్షాల కారణంగా రహదారి తీవ్రంగా దెబ్బతింది.దీనివల్ల ప్రజలు రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను పలు మార్లు గ్రామపంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో గ్రామంలోని బీఆర్ఎస్ నాయకులు కలసి ధర్నా చేపట్టారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు బాణాల సత్యనారాయణ ఏనుగు సుధాకర్ రెడ్డి,బాషవేణి కొమురయ్య యాదవ్, చింతల గట్టయ్య యాదవ్, చింతల లచ్చన్న యాదవ్, చెన్నవేణి రవియాదవ్,జక్కుల లచ్చన్న యాదవ్, మల్లేష్ గౌడ్,గజానంద్,రాచకొండ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు..



**నారాయణఖేడ్,సెప్టెంబర్26(సూర్యరేఖ)**తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా జరుపుకొనే బతుకమ్మ,ప్రకృతిని పూజించే గొప్ప పండుగ అని నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి అన్నారు.శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.వివిధ శాఖల మహిళా అధికారులు, ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ బతుకమ్మ అంటూ ఆట పాటలతో సందడిగా చేశారు.సబ్ కలెక్టర్ తో అందరూ కలిసి బతుకమ్మలు ఆడారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ హసీనా,ఐసిడిఎస్ సిడిపిఓ సుజాత,టిఎంసి సభ్యులు,సీసీ వాజిద్ సబ్ కలెక్టర్ కార్యాలయం సిబ్బంది, తాహసిల్దార్ సిబ్బందిఏసిడిపిఓ సుజాత, సూపర్వైజర్లు జమున,సుశీల ప్రమీల,అంగన్వాడి టీచర్స్ అనురాధ స్వరూప తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర ఎంతో కీలకం..

**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**





**నారాయణపేట,సెప్టెంబర్26 (సూర్యరేఖ)** ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు.రానున్న స్థానిక సంస్థల (గ్రామ పంచాయతీ) 2025,రెండవ సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఆర్వోలు,ఏఆర్ఓలకు స్టేజ్ 1,స్టేజ్ 2 ఎన్నికల నిర్వహణపై శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట వద్ద గల బాలికల గురుకుల,కస్తూర్బా పాఠశాలల్లో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటుగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగువార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలక మని,కావున ఆర్వోలు అత్యంత జాగ్రత్తగా తమ ఎన్నికల విధులను నిర్వహించవలసి ఉంటుందని తెలిపారు.ఎన్నికల నిర్వహణకు సంబంధించిన కరదీపికలో ప్రతి ఒక్క పేజీని తప్పకుండా చదవి అర్థం చేసుకోవాలని సూచించారు.ఏమైనా అనుమానాలు ఉంటే శిక్షణ లోనే నివృత్తి చేసుకోవాలని చెప్పారు.పంచాయతీరాజ్ చట్టం -2018,అలాగే ఎన్నికల సంఘం హ్యాండ్ బుక్ లో నిర్దేశించిన సూచనల మేరకు విధులను జాగ్రత్తగా నిర్వహించాలని తెలిపారు.ఎన్నికల ప్రక్రియలో నామినేషన్లు నామినేషన్లను అనుమతించడం, తిరస్కరించడం,నామినేషన్ల పరిశీలన (స్క్రూటినీ ) ప్రక్రియలు చాలా ముఖ్యమైనవని,ఆయా ప్రక్రియల నిర్వహణలో ఆర్వోలు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఆర్వోలు ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో ఎలాంటి తారతమ్యాలు లేకుండా పూర్తిపారదర్శకత పాటించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి,డీఈఓ గోవింద రాజులు,ఆర్వోలు ఏఆర్ వోలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# వీర వనిత చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్





**సాధిద్దాం..సాధిద్దాం,చాకలి ఐలమ్మ ఆశయాలను సాధిద్దాం..**
**తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి వీరనారిమని చాకలి ఐలమ్మ..**

**ఉప్పల్,సెప్టెంబర్ 26 (సూర్యరేఖ)** బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి,చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ శుక్రవారం లాంచలంగా ఆవిష్కరించారు.అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ చాకలి ఐలమ్మ విగ్రహాన్ని చిల్కానగర్ డివిజన్లోని రాఘవేంద్రనగర్ కాలనీ ఏర్పాటు చేయడం నిజంగా చాలా సంతోషదాయకమని అదే విధంగా తెలంగాణ పోరాట వనిత చాకలి ఐలమ్మ ఆశయాలను ప్రతి ఒక్కరూ సాధించే విధంగా కృషి చేయాలని సూచించారు.అనంతరం కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ మాట్లాడుతూ... చిలుకానగర్ డివిజన్ లో రజక సామాజిక వర్గానికి చెందిన ఎన్నో కుటుంబాలు నివసిస్తున్నాయని,వారంతా ఐలమ్మ వారసులుగా ఆమె ఆశయ సాధనకు కృషి చేయాలని తెలిపారు.ప్రతి ఒక్కరూ సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని ఐలమ్మ ఆశయ సాధనలో పాత్రధారులు కావాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ బాధ్యులు రాగిడి లక్ష్మారెడ్డి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాలనీ అసోసియేషన్ సభ్యులు, తెలంగాణ మడేలయ్య రజక సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రామాంతపూర్,హబ్సిగూడలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,సెప్టెంబర్ 26(సూర్యరేఖ)** తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత చాకలి ఐలమ్మ 130వ జయంతి పురస్కరించుకుని రామంతాపూర్ చిన్న చెరువు దోబీఘాట్ లోని చాకలి ఐలమ్మ విగ్రహానికి హబ్సిగూడ స్ట్రీట్ నంబర్ 8గ్రీన్ హిల్స్ కాలనీలో హబ్సిగూడ రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది,ఈసందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... భూమికోసం భుక్తికోసం బానిస సంకెళ్లనుండి విముక్తికోసం సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చూపించిన వీరత్వం తెగువ తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక అని,తెలంగాణ పోరాటానికి ఐలమ్మ జీవితమే ఒక నిదర్శనం అని పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ అస్తిత్వానికి పోరాట తత్వానికి నిదర్శనంగా చాకలి ఐలమ్మ జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకం అని వారి ఆశయ సాధనకు నిరంతరం కృషిచేస్తామని పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో రామంతాపూర్ రజక సంఘం నాయకులు దానయ్య, జిత్తు కృష్ణ రవి సత్యనారాయణ, ప్రసాద్,విజయ్ చిట్టి,అరుణ్ సాయి భీమేష్, రాజేష్, శంకర్, శ్రీనివాస్ బిక్షపతి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు తౌఫిక్ రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు రఫిక్,వాళ్ళపు శ్రీకాంత్ యాదవ్,గరిక సుధాకర్,జలీల్ పాషా ఉపేందర్ రెడ్డి,రాజి రెడ్డి, భాస్కర్ గంగ పుత్ర లుకాస్ ముత్యాల జంగయ్య, ముత్యాల బాబు సత్తిరెడ్డి సుధాకర్ కే.స్వామి,జి. స్వామి అలీమ్ బుల్లెట్ అశోక్ సందీప్, భాస్కర్,జిల్లు జంగయ్య శ్రీధర్ కాషామల్లా శంకర్ చింటూ గణేష్ సలీం గౌతమ్ అంబిక,మెంగా శోభ. హబ్సిగూడ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోపన్నపల్లి సుధాకర్ రెడ్డి,హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు విజయ్,పేట మురళీకృష్ణ ముదిరాజ్,ధర్మ నాయక్ రాజన్న వాసు హబ్సిగూడ రజక సంఘం అధ్యక్షులు వెంకటేష్,వైస్ ప్రెసిడెంట్. దేవయ్య జనరల్ సెక్రెటరీ మున్నా,క్యాషియర్ నాగరాజు బాడీ మెంబర్స్ జె.నాగరాజు జై.శ్రీనివాసులు శివరాజు, శ్రీనివాసులు కొమరయ్య నరేంద్ర శ్రీనివాస్ నాగయ్య, నాగేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత సన్నిధిలో కుంకుమార్చన కార్యక్రమం







**అన్న ప్రసాద దాత తాజా మాజీ జెడ్పిటిసికి పంజా విజయ్ కుమార్ కు సన్మానం .**




**నిజాంపేట,సెప్టెంబర్26(సూర్యరేఖ)** మండల కేంద్రంలో శ్రీదుర్గా మాత అమ్మవారు 5వ రోజులో భాగంగా మహాలక్ష్మిదేవి రూపంలో దుర్గఅమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.పంచమి శుక్రవారం పర్వదినాన ఉత్సవ కమిటీ దాతల సహకారంతో గ్రామంలోని మహిళ ముత్తైదువులకు కుంకుమార్చన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా గ్రామ పురోహితులు వేలేటి లక్ష్మణ శాస్త్రి మాట్లాడుతూ... దుర్గామాత ఉత్సవ కమిటీ 21వ వార్షికోత్సవంలో భాగంగా గ్రామ ముత్తైదు మహిళలు సుమంగళిగా ఉండాలి కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు.ఆదుర్గా అమ్మవారి కృపతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలన్నారు. అనంతరం మాజీ జెడ్పిటిసి పంజా విజయకుమార్,వారి తల్లిదండ్రుల పేరు మీద అన్నదాన కార్యక్రమం చేపట్టగా గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు చల్మెటి నాగరాజు,తమ్మలి రమేష్ తిరుమలగౌడ్ సదాశివలింగం రాములు గౌడ్ వినయ్ గౌడ్ నాయిని లక్ష్మణ్ వెంకటేశం వెంకటరెడ్డి మహేష్ రంజిత్ గౌడ్ ప్రభాకర్ కరుణాకర్ శివ, జాలపోచయ్య జిపిస్వామి మావురం రాజు గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.


సూర్య తెలుగు దినపత్రిక
శనివారం 27 సెప్టెంబర్ 2025

## పౌరసరఫరాల సంస్థలో పనిచేస్తున్న హమాలీలకు పండగ బోనస్..



**నారాయణపేట,సెప్టెంబర్26(సూర్యరేఖ)** పౌరసరఫరాలో పనిచేసే హమాలీలకు ప్రభుత్వం అండగా ఉంటుందని జిల్లా అదనపు రెవిన్యూ కలెక్టర్ ఎస్.శ్రీను తెలిపారు.దసరా పండుగ సందర్బంగా అదనపు కలెక్టర్ (రెవిన్యూ)ఎస్.శ్రీను నారాయణపేట జిల్లా పౌర సరఫరాల సంస్థలోని ఎంఎల్ఎస్ పాయింట్ లో పనిచేస్తున్న 36 హమాలీలకు దసర పండుగ శుభాకంక్షలు తెలియచేస్తూ ఒక్కొక్కరికి రూ.7,500 హమాలీ బోనస్ హమాలీ యూనిఫామ్ ఒక్కొక్కరికి 6 మీటర్ల వస్త్రం,ఒక్కొక్కరికి రూ.900 స్వీట్ అలవెన్స్ పంపిణీ చేశారు.

## ఉప్పల్ నవదుర్గ ఫ్రెండ్స్ అధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,సెప్టెంబర్26(సూర్యరేఖ)** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఉప్పల్ గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన మండపంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు పరమేశ్వర్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. అమ్మవారి ఆశీస్సులు ఉప్పల్ ప్రజలందరిపై మెండుగా ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆయన కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ నవదుర్గ ఫ్రెండ్స్ మండప నిర్వాహకులు పాల్గొన్నారు

## రామయంపేట పంచముఖి హనుమాన్ ఆలయంలో కుంకుమార్చన పూజలు..



**రామయంపేట,సెప్టెంబర్27 (సూర్యరేఖ)** రామయంపేట మున్సిపల్ పరిధిలోనీ ఐదవ వార్డు రెడ్డి కాలనీలో పంచముఖి హనుమాన్ దేవాలయంలో హనుమాన్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి.ఈ ఉత్సవాల్లో భాగంగా 5వ రోజు అమ్మవారు శ్రీలక్ష్మీదేవి రూపంలో దర్శనమిచ్చారు.ఈ ఉత్సవాల సందర్భంగా కుంకుమార్చన కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.అమ్మవారికి ఇష్టమైన ఈ పూజా కార్యక్రమంలో సుమారు 100మంది మహిళా భక్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు కుంకుమపొడి సమర్పిస్తూ తమ మొక్కులు చెల్లించుకొని కోరికలు తీర్చుకునే విధంగా అమ్మవారిని వేడుకున్నారు.అమ్మవారి ఆశీస్సులతో శాంతి,సంపదలు సిద్ధించాలన్న ఆకాంక్షతో ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.అమ్మవారి కృపకు పాత్రులమవుతామని భక్తులు తెలిపారు. అమ్మవారికి కుంకుమార్చన విశిష్టమైన సేవ కార్యక్రమంలో అమ్మవారి కృపకు పాత్రులవయ్యారు.దుర్గమ్మను దర్శించుకుని, ప్రార్థనలు చేస్తే నవరాత్రి కాలంలో కోరిన కోరికలు నెరవేరుతాయి.ప్రత్యేక అలంకరణతో అమ్మవారి విగ్రహాన్ని శోభాయమానంగా ముస్తాబు చేశారు. హారతులు,శక్తి ప్రదాన పూజలు,అర్చనలు నిర్వహించబడ్డాయి. కుంకుమార్చనలో భాగంగా భక్తులు అమ్మవారికి తమ గులాబీ,ఎర్ర కుంకుమాలతో పూజ చేశారు.కుంకుమార్చనలో భాగంగా భక్తులు అమ్మవారికి తమ గులాబీ, ఎర్రకుంకుమాలతో పూజ చేశారు.ఆలయం వద్ద భక్తుల సందడి భారీగా నెలకొని సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మహిళలు అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో పవిత్రంగా భావిస్తూ దుర్గమ్మ తల్లి ఆశీస్సులతో ప్రతి ఇంటిని శాంతి పూర్వకంగా ఉంచాలని కుటుంబ సౌభాగ్యం కల్పించే విధంగా సిద్ధించాలని కోరికతో ప్రత్యేక పూజలు చేశామని భక్తులు తెలిపారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు..



**రామయంపేట,సెప్టెంబర్26(సూర్యరేఖ)**తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను,శుక్రవారం కోనాపూర్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...భూమి కోసం,భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి,తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిచెప్పిన నిప్పుకణిక తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మఅని,జయంతి సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో రామాయంపేట మాజీ ఎంపీపీ నర్సంపేట బిక్షపతి,కాంగ్రెస్ నాయకులు కరిగి విద్యాసాగర్,రజక సంఘ అధ్యక్షులు మామిడి బాబు,ఉపాధ్యక్షులు మామిడి సతీష్,జిల్లా ముఖ్య సమన్వయకర్త మామిడి సిద్ధరాములు,చాకలి భీమయ్య యాదగిరి సాకలిస్తారి,తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## హనుమాన్ బస్తీ 33వ వార్డులో శ్రీమహాలక్ష్మి రూపంలో దుర్గాదేవి దర్శనం..



**బెల్లంపల్లి,సెప్టెంబర్26(సూర్యరేఖ)** హనుమాన్ బస్తీ 33వ వార్డులో శ్రీభవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల 5వ రోజు,దుర్గాదేవి శ్రీమహాలక్ష్మి రూపంలో దర్శనమిచ్చారు.33వ వార్డు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పోలు ఉమాదేవి, శ్రీనివాస్ కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధతో జై భవాని తల్లికి పూజలు చేశారు.

## తుల్జాభవాని ఆలయం వద్ద మహిషాసుర మర్దన నాట్య ప్రదర్శన,ఘనంగా మాత విశాల్ జాగరణ..





**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్ 26(సూర్యరేఖ)**కార్వాన్ మరాఠా బస్తీ ప్రాంతంలో గల మహిమాన్విత తుల్జాభవాని ఆలయంలో దసరా పర్వదిన నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని వేదపండితుల మంత్రోచ్ఛరణలతో అమ్మవారికి పూజలు నిర్వహించారు. అమ్మవారికి ధూప,దీప నైవేద్యలచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా అన్నప్రాసాద వితరణ గావించారు. ధార్మిక భజనతో పాటు మహిషాసుర మర్దన నాట్య ప్రదర్శన నిర్వహించి ఘనంగా మాత విశాల్ జాగరణ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పరమేష్ తాండేకర్ మాట్లాడుతూ...దసరా పర్వదినం ముందు దేవీ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం పరిపాటి అన్నారు.మహిషాసురుడిని సంహరించి ధర్మాన్ని పునరుద్ధరించడానికి అవతరించిన రూపమే కాత్యాయని అవతారంగా ప్రజలకు అమ్మవారు దర్శనం గావిస్తున్నారని వివరించారు.భక్తి భావంతో అమ్మవారిని పూజిస్తే దుఃఖము,భయము నుండి విముక్తి కలిగిస్తుందని బలమైన నమ్మకం అని వివరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,అమ్మవారి సేవకులు మోహన్,శ్రీనివాస్ సాగర్, గులాబ్ భాయి,మాలతి భాయ్,లలితా బాయ్ తదితరులు పాల్గొని తీర్థ ప్రసాద వితరణ,మాత జాగరణలో బాగస్వాములైనారు.

## కన్నూరి ఓదెలు దశదినకర్మలో కాంగ్రెస్ నాయకుల నివాళులు..

బెల్లంపల్లి టేకుల బస్తీలో ఘనంగా కార్యక్రమం..



**బెల్లంపల్లి,సెప్టెంబర్26(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణం టేకుల బస్తీలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కన్నూరి రాయలింగు,కన్నూరి వెంకటేష్ తండ్రి కన్నూరి ఓదెలుగారి దశదినకర్మ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై,వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు,టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కర్నూరి రామచందర్,పిసిసి సభ్యుడు చిలుముల శంకర్,డిసిసి కార్యదర్శి గెల్లి జయరాం,రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకుడు మల్లారపు చిన్నరాజం,మాజీ పట్టణ అధ్యక్షుడు కంకటి శ్రీనివాస్, మాజీ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు బండి రాము,ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు రామగిరి శ్రీనివాస్ సీనియర్ నాయకులు కుమ్మరి,దావ రమేష్, శంకర్ తదితరులు పాల్గొని సంతాపం తెలిపారు.

## చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఆకారపు అరుణ్ పటేల్..



**ఉప్పల్,సెప్టెంబర్26 (సూర్యరేఖ)** రజక సేవా సంఘం రజక సంఘం అధ్యక్షులు బి. నర్సింగ్ ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా యువజన కాంగ్రెస్ ఉప్పల్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆకారపు అరుణ్ పటేల్ మాట్లాడుతూ...చాకలి ఐలమ్మ స్ఫూర్తితో యువత ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.చాకలి ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్,రజక సంఘం సభ్యులు ప్రధాన కార్యదర్శి ఎం.అంజయ్య,మల్లేష్,రామచంద్ర, మడికట్ల శ్రీనివాస్, రాములు,మద్దూరి శ్రీనివాస్,జి. శ్రీనివాస్,ఆంజనేయులు యాదయ్య సత్యనారాయణ కాలనీ వాసులు గడ్డం సాయి బిల్లకంటిచిన్న సుధాకర్ అనిల్ శంకర్ సుదర్శన్,వెంకటేష్ గుప్తా,సాయి చోట అంబదాస్, తదితరులు పాల్గొన్నారు.

## జలశక్తి అభియాన్ పథకంలో మంచిర్యాల జిల్లా పురోగతి..

బహుమానంగా జిల్లాకు కేంద్రం రూ.2 కోట్లు నజరానా



**మందమర్రి,సెప్టెంబర్26(సూర్యరేఖ)** ప్రతి నీటి బొట్టు ఒడిసి పట్టి,నీటి సంరక్షణ నీటిపారుదల సామర్థ్యాన్ని పెంచేందుకు జలశక్తి అభియాన్ పథకం ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి జిల్లా మంచి పురోగతి సాధించినందుకు గాను 29 రాష్ట్రాలలో పర్యవేక్షించిన కేంద్ర బృందం తెలంగాణ రాష్ట్రం నుండి మంచిర్యాల జిల్లాను ఎంపిక చేసి కేంద్ర విభాగం రెండు కోట్ల నగదు బహుమానంగా ప్రకటించింది.ఈ సందర్భంగా శుక్రవారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ సముదాయ భవన్ లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,డిఆర్డిఏలను ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో ఫీల్డ్ అసిస్టెంట్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఈద లింగయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ జిల్లా అధ్యక్షులు నక్కరాజన్న, టిఏఈసీ, ఏపీఎస్,ఎంపీడీవోస్,డిఆర్డిఏ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పించాలి

**జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను**




**నారాయణపేట,సెప్టెంబర్26(సూర్యరేఖ)** మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పించి,నారాయణపేట జిల్లాలో మాదకద్రవ్యాల నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేయాలని,జిల్లా రెవెన్యూఅదనపు కలెక్టర్ శ్రీను సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని విసిహాల్ లో మాదకద్రవ్యాల నిషేధం (యాంటీ నార్కోటిక్)పై ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం డ్రగ్స్ పై సీరియస్ గా ఉందని మన జిల్లాలో గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ శాఖ అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎవరైనా రైతు తన పొలంలో గంజాయి సాగుచేస్తున్నట్లు రుజువు అయితే అతనిపై చట్ట రీత్యాచర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వ పరంగా లబ్ది చేకూరే సంక్షేమ పథకాలన్నీ రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు.ఏఈవోలు క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్ళి గంజాయి సాగు,నిఘా పెట్టేలా ఆదేశించాలని అదనపు కలెక్టర్ డీఏవో జాన్ సుధాకర్,ను ఆదేశించారు.జిల్లాలోని అన్ని జూనియర్,డిగ్రీ కళాశాలలతో పాటు జిల్లా కేంద్రం లోని మెడికల్ కళాశాల, ఇంజనీరింగ్ పాలిటెక్నిక్ కళాశాలల్లో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి, ఆయా కమిటీల నేతృత్వంలో మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. మహానగరాలలో పాఠశాలల విద్యార్థులకు చాక్లెట్ రూపంలో మత్తు పదార్థాలను సరఫరా చేస్తున్నారని చెప్పారు.మన జిల్లాలో పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, డిగ్రీ జూనియర్ జూనియర్ కళాశాలలోనే కాకుండా పాఠశాలలలోనూ మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు.సమావేశంలో డి.ఎస్.పి నల్లపు లింగయ్య మాట్లాడుతూ... మక్తల్,ఊట్కూర్ లో గంజాయి పట్టుకుని కేసులు నమోదు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. జిల్లాలోని జూనియర్ డిగ్రీ కళాశాలలలో పాటు మిగతా విద్యా సంస్థలలో కూడా డ్రగ్స్ నిషేధంపై విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని చెప్పారు.పోలీసు శాఖ,ఎక్సైజ్ శాఖ అధికారులే కాకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో మాదకద్రవ్యాల నిషేధాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలని ఆయనసూచించారు. జిల్లాలో జరిగే ప్రతీ కార్యక్రమంలో మాదకద్రవేల నిషేధ అంశాన్ని ఒక సబ్జెక్టుగా పెట్టుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డీ.ఐ.ఈ.వో సుదర్శన్, వైద్యశాఖ అధికారి బిక్షపతి,కలెక్టరేట్ సీసెక్షన్ అధికారిని అఖిల ప్రసన్న,ఎక్సైజ్ ఎస్.ఐ,తదితరులు పాల్గొన్నారు.

## వీరనారీ చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు..



**చేగుంట,సెప్టెంబర్ 26(సూర్యరేఖ)** చేగుంట మండలంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి అయిత పరంజ్యోతి శుక్రవారం పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ...భూమి కోసం,భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం భూస్వామ్య హక్కుల కోసం మహిళా శక్తిని ఏకం చేసి కొడవలిని ఆయుధంగా చేసుకొని రాక్షస రజాకార్లను, భూస్వాములను ధైర్యంగా ఎదుర్కొన్న వీర వనిత చాకలి ఐలమ్మ అని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో చేగుంట గ్రామ అధ్యక్షుడు శంకర్ ఉప అధ్యక్షుడు యాదగిరి రవి బాలయ్య సాదుల్ల రాజు, శ్రీధర్,సాయిబాబా శరత్ నర్సింలు నవీన్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి తాగు నీరు అందించడమే లక్ష్యం..

**పెద్దపల్లి పట్టణ సుందరీకరణకు ప్రత్యేక కృషి..**
**రూ.1 కోటి 3 లక్షలతో వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు ప్రారంభం..**
**రూ.1కోటి 80 లక్షలతో సెంట్రల్ లైటింగ్..**
**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు**



**పెద్దపల్లి,సెప్టెంబర్ 26(సూర్యరేఖ)** పెద్దపల్లి పట్టణం చందపల్లిలో అమృత్ 2. పథకం ద్వారా రూ.1 కోటి 3 లక్షల నిధులతో నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణం పనులకు శంకుస్థాపన,పెద్దపల్లి కోర్టు నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు రూ.1 కోటి 80 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ సిస్టంను పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పట్టణాలు మరియు గ్రామాల్లో ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరాకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, ముందుకు పోతున్నట్లు పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు. పెద్దపల్లి పట్టణ సుందరీకరణకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు పట్టణంలో మౌళిక వసతుల కల్పనలో పెద్ద ఎత్తున నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు. పట్టణంలో కోట్ల రూపాయలు వెచ్చించి వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు సెంట్రల్ లైటింగ్ సిస్టంను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.పట్టణంలో రహదారుల విస్తరణ,సీసీ రోడ్లు,మురికి కాలువల నిర్మాణాలు,డివైడర్స్ నిర్మాణ పనులు పూర్తయితే పెద్దపల్లి పట్టణం నగరాన్ని తలపించేలా సుందరంగా మారుతుందని అన్నారు.ప్రజా సంక్షేమం కోసం పని చేసే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మున్సిపల్ ఎ.ఈ,వ్యవసాయ మార్కెట్ చైర్మన్,మాజీ కౌన్సిలర్లు అధికారులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు

## బతుకమ్మ,దసరా పండుగలపై సమీక్షా సమావేశం నిర్వహించిన



## ఎమ్మెల్యే విజయరమణరావు

**పెద్దపల్లి,సెప్టెంబర్26(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమైన పండుగలైన సద్దుల బతుకమ్మ మరియు దసరా ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం పెద్దపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని పలు మండలాల ఎంపీడీఓలు, ఎంపీవోలతో కలిసి సమీక్షాసమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు ఎమ్మెల్యే విజయరమణరావు ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణరావు మాట్లాడుతూ... సోమవారం రోజున సద్దుల బతుకమ్మ పండగ సందర్భంగా నియోజకవర్గంలో పండగ ఘనంగా జరగడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందని,అలాగే త్రాగు నీరు, విద్యుత్,పారిశుద్యం మరియు భద్రత వంటి సౌకర్యాలు అధికారులందరూ సమన్వయంతో కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎంపీడీఓలు,ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# కేకే 5గనిపై దుర్గామాత శాంతి హోమం

**మహాలక్ష్మీదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చిన దుర్గామాత..**

**మందమర్రి,సెప్టెంబర్ 26(సూర్యరేఖ)** శరన్నవ రాత్రులను పురస్కరించుకొని ఏరియాలోని కేకే 5గనిపై శక్తి స్వరూపిణి అమ్మవారిని శాంతింప చేయడానికి భక్తిశ్రద్ధలతో శాంతి హోమాన్ని నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు శుక్రవారం అమ్మవారు మహాలక్ష్మిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా గని ఆవరణలోని మైసమ్మ ఆలయంలో ప్రజల శ్రేయస్సు, విద్యాభివృద్ధి వివాహ భాగ్యం సంతానం మాంగల్యబలం వంటి కోరికలు నెరవేరాలని లోకకళ్యాణాన్ని కోరుతూ అమ్మవారిని శాంతింప చేయడానికి శాంతి యాగం నిర్వహించారు.పూజా కార్యక్రమాల్లో భక్తులు మాలధారణ స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ ఆవరణలో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్య



క్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం.విజయ్ ప్రసాద్, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు కేకే5గని మేనేజర్ శంబునాథ్ పాండే, బ్రాంచి కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ,బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ భీమనాధుని సుదర్శన్,అసిస్టెంట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, పిట్ సెక్రటరీ గాండ్ల సంపత్, నాయకులు ఎగ్గేటి రాజేశ్వర్ రావు,అన్ని యూనియన్ ల నాయకులు, మైనింగ్ స్టాఫ్, భక్తులు, కార్యకర్తలు,నాయకులు,షిఫ్ట్ ఇన్చార్జిలు సేఫ్టీ కమిటీ సభ్యులు,మైన్స్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం కమీషనరేట్ లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు


**మహిళా చైతన్యానికి,ఆత్మగౌరవానికి చాకలి ఐలమ్మ ఒక ప్రతీక..**
**పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**



**రామగుండం,సెప్టెంబర్ 26(సూర్యరేఖ)** తెలంగాణ వీర వనిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులు,సిబ్బంది పోలీస్ కమిషనరేట్ కార్యాలయం భవనం వద్ద ఏర్పాటు చేసిన చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు.ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ... పెత్తందార్ల దురాగతాలను,ఆనాటి నిరంకుశ రజాకార్లకు,దేశ్ ముఖ్ లకు వ్యతిరేఖంగా మొక్కవోని ధైర్యంతో ఐలమ్మ ఎదిరించిన తీరు అందరికీ ఆదర్శమని ఐలమ్మ పోరాటాలను కొనియాడారు.ఆమె చేసిన పోరాట ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తి అని అన్నారు.మహిళా చైతన్యానికి ఆత్మగౌరవానికి ప్రతిక అని మహిళలందరూ ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్,ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్,ఏఓ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ లు భీమేష్,ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్,వామన మూర్తి,సీపీఓ సిబ్బంది,వివిధ వింగ్స్ సిబ్బంది,ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీరామ యూత్ ఆధ్వర్యంలో 10016గాజులతో అమ్మవారి మహాలక్ష్మిదేవి అలంకరణ..

**దాతలు దాసరి బాణమ్మ,బాణయ్య**



**గోదావరిఖని,సెప్టెంబర్ 26(సూర్యరేఖ)** రామగుండం 11వ డివిజన్ పరిధిలోని కృష్ణనగర్ శ్రీరామ యూత్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ కనకదుర్గ దేవి నవరాత్రులను సందర్భంగా 5వ రోజు అమ్మవారి అవతారము 10016 గాజులతో మహాలక్ష్మిదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఘనంగా నిర్వహించారు.

## గడ్డి మందు తాగి వ్యక్తి ఆత్మహత్య..



**రామాయంపేట, సెప్టెంబర్26 (సూర్యరేఖ)** రామాయంపేట మండలంలోని అక్కన్నపేట గ్రామంలో ఓ వ్యక్తి గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల ప్రకారం.. మృతుడు వగ్గు సిద్దరాములు (69)గత 10 ఏళ్లుగా వెన్నుముక సమస్యతో పాటు పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఇంటి వద్దనే ఉంటున్నాడు.ఆరోగ్య సమస్యలతో మానసికంగా కలత చెందిన ఆయన, ఈనెల 24వ తేదీ రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో పాత గడ్డి మందు (త్రికాట్) కంపెనీకి చెందినది) తాగాడు.అనంతరం కుటుంబ సభ్యులు గమనించి ముందుగా రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు.అయితే చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం ఆయన మృతిచెందినట్లు వైద్యులు ప్రకటించారు.ఈ విషయమై మృతుడి కుమారుడు,వాగు శ్రీనివాస్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.రామాయంపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# జీఎస్టీ.. ఊరట



**పన్ను తగ్గింపుతో ఉపశమనం...పేద,మధ్యతరగతి వర్గాలకు మేలు..**

**28 నుంచి 18 శాతానికి జీఎస్టీ తగ్గింపు....**

**సంతోషం వ్యక్తం చేస్తున్న ప్రజలు....ఇంధన ధరలపై పన్ను తగ్గించాలని పలువురి సూచన..**

**పేద మధ్యతరగతి వర్గాలకు ఎంతో మేలు....**

**చేగుంట మండలం బీజేపీ అధ్యక్షులు దొంతిరెడ్డి ఎల్లారెడ్డి**








**చేగుంట,సెప్టెంబర్26(సూర్యరేఖ)** నిత్యవసరాల వస్తువుల ధరల పెరుగుదలతో సామాన్యులు ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్న వేళ కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని తగ్గిస్తూ ప్రజలకు తీపి కబురు తెలిపింది.దీంతో పేద,మధ్య తరగతి వర్గాలకు భారీ ఉపశమనాన్ని కలగజేసింది.ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ (సరుకులు,సేవల పన్ను)రేట్లలో తగ్గింపులు చేయడం సాధారణ ప్రజలకు ఊరట కలిగించే నిర్ణయంగా పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

**తగ్గింపులో ప్రధాన రంగాలు..**

జీఎస్టీ తగ్గింపుపై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల ప్రకారం దినసరి అవసరాల సరుకులు (పప్పులు,పిండి,పాల ఉత్పత్తులు,నూనె)పై జీఎస్టీ తగ్గింపులు అమల్లోకి వచ్చాయి.గృహోపకరణాల (ఫ్రిజ్,వాషింగ్ మెషీన్,మిక్సీ,ఎలక్ట్రానిక్ వస్తువులు)పై పన్ను శ్లాబులు తగ్గించడంతో మధ్య తరగతి కుటుంబాలకు ఉపశమనం లభిస్తోందని పేర్కొనవచ్చు..

**వ్యవసాయ రంగానికి భారీ ఊరట..**

వ్యవసాయ రంగానికి అవసరమైన ఎరువులు, విత్తనాలు,పరికరాలపై పన్ను తగ్గింపుతో రైతులకు భారీ ఊరట కలిగించే అంశమని పలువురు రైతులు పేర్కొంటున్నారు. అంతేకాకుండా చిరు వ్యాపారాల సేవలపై తగ్గింపుతో చిన్నవ్యాపార వర్గాల వ్యయం తగ్గుతుందని పలువురు మండల ప్రజలు పేర్కొన్నారు.జీఎస్టీ తగ్గింపు తక్షణ ప్రభావం వినియోగదారులపై పడుతుంది.వస్తువుల ధరలు తగ్గుతాయి.మార్కెట్లో కొనుగోలు శక్తి పెరుగుతుంది. వినియోగం పెరిగితే ఉత్పత్తి రంగానికి కూడా ఊతం లభిస్తుంది.అన్ని వర్గాలకు ఈనిర్ణయం ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు.

**ఇంధన ధరలు తగ్గించాలి..**

ఇంధన ధరలు అధికంగా ఉండటం వల్ల రవాణా ఖర్చులు పెరుగుతున్నాయి.ఈ ప్రభావం అన్ని వస్తువులపై పడుతోంది.జీఎస్టీ తగ్గింపు కొంత ఉపశమనం కలిగించినా,ఇంధన ధరలు కూడా నియంత్రణలోకి రావాలి.నిత్యావసరాలపై తగ్గించినట్టే ఇంధన ధరలపై పన్ను భారం తగ్గించాలి.

**ముందున్న సవాళ్లు..**

నిపుణుల అభిప్రాయం ప్రకారం జీఎస్టీ తగ్గింపుతో తక్షణ ఉపశమనం లభించినా దీర్ఘకాలంలో ఇది ద్రవ్యోల్బణ నియంత్రణకు ఎంతవరకు దోహదపడుతుందన్నది చూడాలని ఎందుకంటే మార్కెట్లో సరఫరా సమస్యలు ఇంధన ధరలు,గ్లోబల్ పరిస్థితులు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని పలువురు విశ్లేషకులు పేర్కొన్నారు.

**జీఎస్టీ అమలులో మార్పులు..**

2017లో జీఎస్టీ అమలు చేసిన తర్వాత అనేక మార్లు సవరణలు జరిగాయి.ఆరంభంలో అధిక రేట్లపై విమర్శలు రావడంతో అవసరమైన వస్తువులపై కేంద్ర ప్రభుత్వం పన్నులు తగ్గిస్తూ వచ్చింది.ఉదాహరణకు చాక్లెట్లు,మిఠాయి, గృహోపకరణాలపై 28శాతం పన్ను ఉండగా తర్వాత దాన్ని18శాతానికి తగ్గించారు.దీంతో మధ్య తరగతి కుటుంబాలకు ఇది ఉపశమనమేనని పలువురు మహిళలు పేర్కొన్నారు.గత కొన్నేళ్లుగా ప్రతి నెలా సరుకుల ఖర్చు గణనీయంగా పెరిగిందని,ఇప్పుడు కొంత తగ్గితే మాకు ఊరట లభిస్తుందని చేగుంట మండల ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**పేద మధ్యతరగతి వర్గాలకు ఎంతో మేలు..**

**చేగుంట మండలం బీజేపీ అధ్యక్షులు దొంతిరెడ్డి ఎల్లారెడ్డి**

కేంద్ర ప్రభుత్వం సామాన్య మధ్య తరగతి ప్రజలకు నిత్యవసర వస్తువులు అందుబాటులోకి తీసుకురావాలనే సద్దుదేశంతో జీఎస్టీని ప్రధానంగా రెండు స్లాబ్ లు 28 నుంచి 18 శాతంగా,18 నుంచి 5 శాతంగా తగ్గించారు. జీవిత బీమాపై జీఎస్టీని పూర్తిగా ఎత్తేయడం వల్ల ఇన్సూరెన్స్ చేసుకునే ప్రతి ఒక్కరికీ లాభాన్ని చేకూర్చారు.మధ్య తరగతి వారి కోసం ఎలక్ట్రానిక్ వస్తువులపై జీఎస్టీ తగ్గింపు వల్ల చిన్న తరహా పరిశ్రమలకు ప్రోత్సాహాన్ని పెంచారు. విదేశీ ఉత్పత్తులపై భారీగా పెంచడం వల్ల స్వదేశీ ఉత్పత్తులు కొనుగోలు చేసి దేశ ఆర్థిక వ్యవస్థ బలపరిచే దిశగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.పొగాకు ఉత్పత్తులపై జీఎస్టీ శాతాన్ని పెంచడం ద్వారా వాటికి ప్రజలు దూరంగా ఉండే విధంగా చేసిన కేంద్ర ప్రభుత్వానికి ప్రధాని నరేంద్రమోడీకి ధన్యవాదాలు.

## జల సంరక్షణలో జిల్లాకు కేంద్ర అవార్డు

### జిల్లా కలెక్టర్ ని సన్మానించిన టీజీజేఏసీ ఛైర్మన్



**మంచిర్యాల,సెప్టెంబర్ 25(సూర్యరేఖ)** జల సంరక్షణలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన జాతీయ జల్ సంచయ్,జల్ భాగిదరీ అవార్డుకు దక్షిణ భారత దేశం నుండి మంచిర్యాల జిల్లా ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను టీజీజేఏసీ తరపున ఘనంగా సన్మానించారు.జిల్లాకు అవార్డు రావడానికి కృషి చేసిన జిల్లా కలెక్టర్ ను అభినందిస్తూ శుక్రవారం వారికి పూల మొక్క బహుకరించి శాలువాతో సన్మానించినట్లు ఛైర్మన్ గడియారం శ్రీహరి తెలిపారు. ఆదివారం టీజీజేఏసీ రాష్ట్ర ఛైర్మన్,టీఎన్జీఓ యూనియన్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్ ఆధ్వర్యంలో జరగబోయే మంచిర్యాల పట్టణ యూనిట్ టీన్జీవోస్ యూనియన్ భవనం శంకుస్థాపన కార్యక్రమానికి రావాలని జిల్లా కలెక్టర్ ఆహ్వానించినట్టు తెలిపారు.సాయంత్రం టీన్జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే బతుకమ్మ పండుగ సంబరాలకు కలెక్టర్ సతీసమేతంగా తప్పకుండా హాజరు కావాలని ఆహ్వానించినట్లు శ్రీహరి తెలిపారు.ఈ కార్యక్రమంలో టీన్జీవోస్ జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపు,కేంద్ర కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ వేడుక

**ఖని మున్సిఫ్ మేజిస్ట్రేట్,లు సచిన్ రెడ్డి,స్వారీక**



**గోదావరిఖని,సెప్టెంబర్26(సూర్యరేఖ)** తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ వేడుక అని ఖని మున్సిఫ్ మేజిస్ట్రేట్,లు నల్లాల వెంకట సచిన్ రెడ్డి,రామగిరి స్వారీక,లు అన్నారు.ఈ మేరకు గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి అదనపు జిల్లా న్యాయస్థానం ఆవరణలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించి మాట్లాడారు.ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా పువ్వులనే దేవతలుగా భావించి,పూజించే మహత్తర వేడుక బతుకమ్మ అని అన్నారు. అనంతరం మహిళా న్యాయవాదులు సిబ్బందితో కలిసి న్యాయమూర్తి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు.బార్ అసోసియేషన్ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు తౌటం సతీష్,సంజయ్ కుమార్ నాయకులు భారతి చౌహాన్,శోభ,సబా తబస్సుమ్,గోపాల్ రెడ్డి,ముచ్చకుర్తి కుమార్,పంగ శంకర్,రాగం శ్రీధర్,పులిపాక రాజ్ కుమార్,ఉమర్, న్యాయవాదులు పాల్గొన్నారు.

## రామాయంపేటలో చిట్యాల వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు..



**రామాయంపేట,సెప్టెంబర్26(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలో చిట్యాల వీరనారి చాకలి ఐలమ్మ 130వ,జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని మెదక్ చౌరస్తా వద్ద బీసీ సంఘాలు,రజక సంఘం నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కలసి వీరనారి ఐలమ్మకు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...వీరనారిని స్మరిస్తూ చాకలి ఐలమ్మ నిజమైన వీరనారి దళిత బీసీ వెనుకబడిన వర్గాల గౌరవ ప్రతిష్ఠ కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి అని గుర్తు చేశారు.ఆమె స్ఫూర్తి నేటితరానికి మార్గదర్శకం అవుతుందని పేర్కొన్నారు.రాబోయే తరాలు చాకలి ఐలమ్మ చూపిన దారిలో నడవాలని,సామాజిక సమానత్వం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో, టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాత్ రావు సమన్వయంతో ఈ కార్యక్రమం విజయవంతం చేశారు.ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా బీసీ సంఘం గౌరవ అధ్యక్షులు మెట్టు గంగారం,రజక సంఘం అధ్యక్షులు సంగు సామి,కాంగ్రెస్ పార్టీ టిపిసిసి కార్యదర్శిచౌదరి సుప్రభాత్ రావు,కాంగ్రెస్ నాయకులు సారాప్ యాదగిరి,రమేష్ రెడ్డి,దేమే యాదగిరి రజక సంఘం నాయకులు మేతరి కిషన్,కోనాపురం మల్లేశం, మామిడి సిద్దరాములు,పోచయ్యతో పాటు బీసీ సంఘం నాయకులు అల్లడి వెంకటేశం చింతల స్వామి,మద్దూరి భాను ఊర సత్యం,తదితరులు హాజరై చాకలి ఐలమ్మకు ఘన నివాళులు అర్పించారు.

## చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**నారాయణఖేడ్,సెప్టెంబర్26(సూర్యరేఖ)** నారాయణఖేడ్ పట్టణంలోని తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత తొలి భూపోరాటానికి నాంది పలికిన వీర మాత సామాజిక ఆధునిక పరిమాణానికి నాంది పలికిన స్రీధైర్యశాలి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహనికి నారాయణఖేడ్.ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పూల మాలలు వేసి వారిని స్మరిస్తూ నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ దారం శంకర్ సెట్,తాహెర్ అలీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు,పండరి రెడ్డి,రామ కృష్ణ మాజీ ఎంపీటీసీలు,కాలే రాజు,సర్దార్ మాజీ జడ్పీటీసీ, బి,రాజి,మారుతి,రజక సంఘం పెద్దలు నాయకులు,తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్



**రాజేంద్రనగర్,సెప్టెంబర్26(సూర్యరేఖ)** కాటేదాన్ వాసవి కన్యాక పరమేశ్వరి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.శుక్రవారం ఐదో రోజు పూజా కార్యక్రమాలలో భాగంగా అమ్మవారు మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.మహాలక్ష్మి అమ్మ వారికిపూలతో అలంకరించారు. అమ్మవారికి పుష్పార్చన,కుంకుమార్చన,విశేష పూజలు జరిపారు.అమ్మవారి పూజల్లో మహిళలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.పూజా కార్యక్రమాలలో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...నియోజకవర్గ ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.దేవి నవరాత్రులు నిష్టతో భక్తి శ్రద్ధలతో జరుపుకున్నవారికి అమ్మవారు ఆశీస్సులు ఎల్లప్పుడు ఉంటాయిని అన్నారు. అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ పూజల్లో ఆలయ ప్రముఖులు, స్థానికులు పాల్గొన్నారు.

# లయన్స్ ఇంటర్నేషనల్ క్లబ్ సభ్యుల ఔదార్యం







**25 నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకుల కిట్ల పంపిణీ..**

**మంచిర్యాల,సెప్టెంబర్ 26(సూర్యరేఖ)** ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో వరద ముంపుకు గురైన 25 నిరుపేద కుటుంబాలకు లయన్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఆరువేల విలువగల నిత్యావసర సరుకుల కిట్లను బాధితులకు అందజేశారు.లయన్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 320జి జిల్లా గవర్నర్ లయన్ సింహరాజు కోదండ రాములు ప్రత్యేక చొరవతో శుక్రవారం మంచిర్యాల పట్టణంలోని లయన్స్ భవన్ లో జిల్లా ఎల్సిఐఎఫ్ కో ఆర్డినేటర్,ప్రోగ్రాం ప్రిసైడింగ్ ఆఫీసర్ లయన్ డాక్టర్ ఉదారి చంద్రమోహన్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో లయన్స్ ఇంటర్నేషనల్ 320జి సభ్యుల సహకారంతో నిరుపేద కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.6వేలు విలువచేసే నిత్యవసర సరుకుల కిట్లను బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా హాజరై కోదండరాములు హాజరై లయన్స్ ఇంటర్నేషనల్ 320జి చేస్తున్న సేవలను అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రథమ ఉప గవర్నర్ లయన్ మోరభద్రేశం,జిల్లా క్యాబినెట్ సెక్రటరీ సింగిరెడ్డి వాసుదేవ రెడ్డి,జిల్లా క్యాబినెట్ ట్రెజరర్ లయన్ గాలిపల్లి వెంకట్,జిల్లా గ్యాటు టీంమెంబర్ ఇనుగుర్తి రమేష్,పిఎస్టీ పోరంగొండి వెంకటరమణ రీజియన్ చైర్మన్ లయన్ కొత్త సురేందర్ రాజేంద్రప్రసాద్,జోన్ చైర్ పర్సన్ భీమా మల్లేష్ వెంకటేశ్వర్లు,బాలాజీ, రమేష్,క్లబ్ ప్రెసిడెంట్ కారుమూరి చంద్రమౌళి, ఉదయ్ కిరణ్ సుగుణాకర్ రెడ్డి,పోటు సుధాకర్ రెడ్డి, రామస్వామి దేగ బాపు,రామ్ చందర్,తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు కూలిన ఇల్లు..

**రోడ్డున పడిన నిరుపేద కుటుంబం..**
**ఆదుకోవాలని వేడుకోలు..**





**అందోల్,సెప్టెంబర్26(సూర్యరేఖ)** ఇటివల కురుస్తున్న వర్షాలకు సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం యూసుపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శివారెడ్డి ఇళ్లు కూలిపోయింది.గత సంవత్సరమే శివారెడ్డి మృతి చెందడంతో ఆ కుటుంబానికి ఆధారంగా ఉన్న ఇళ్లు కూలిపోయింది.దీంతో ఆ కుటుంబం రోడ్డున పడింది.దీంతో బాధితులు తమ ఇళ్లు కూలిపోయిందని,తమను ఆదుకోవాలని కోరుతున్నారు.ఇల్లు కూలిన శివరెడ్డి కుటుంబానికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కేటాయించి తక్షణమే నష్ట పరిహారం అందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.

## వెటర్నరీ వర్సిటీలో సాంకేతిక సదస్సు..




**రాజేంద్రనగర్,సెప్టెంబర్26(సూర్యరేఖ)**ఇండియన్ పౌల్ట్రీ సైన్స్-హైదరాబాద్ చాప్టర్ కోళ్ళశాస్త్ర విభాగాల మధ్య సంయుక్తంగా సాంకేతిక సద్సును నిర్వహించారు.అందులో భాగంగా కోళ్ళ పరిశ్రమ ప్రస్తుత స్థితిగతులు ఏవియన్ ఇన్ ఫ్లూయెన్జా-నివారణ చర్యలపై చర్చించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్. జ్ఞానప్రకాష్, ఐసీఏఆర్-డీపీఆర్ డైరెక్టర్ డాక్టర్.ఆర్ఎన్ చటర్జీ,డీన్ డాక్టర్ ఎం.ఉదయ్ కుమార్,అసోసియేట్ డీన్ డాక్టర్ మాధురి,ఐపీఈఎంఏ అధ్యక్షులు ఉదయ్‌సింగ్ బయాన్,తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పశు వైద్య అధ్యపకులు,పీజీ అండ్ పీహెచ్‌డీ విద్యార్థులు డీపీఆర్ శాస్త్రవేత్తలు కోళ్ళ పరిశ్రను నిపుణులు,కోళ్ళ శాస్త్ర విభాగానికి చెందిన అధ్యాపకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఇపేమో వారి నేపథ్యంలో నిర్వహించినట్లు డాక్టర్ హనుమంత్ రావు తెలిపారు.

# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

**రాజేంద్రనగర్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు..**
**రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి**





**రాజేంద్రనగర్,సెప్టెంబర్26(సూర్యరేఖ)** తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలను రాజేంద్రనగర్ సర్కిల్ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు.సర్కిల్ కార్యాలయంలో ప్రాజెక్టు అధికారి స్వాతి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.తీరొక్క పూలతో పలు రంగుల్లో బతుకమ్మలను పేర్చి చిత్తూ చిత్తూల బొమ్మ..శివుడీ ముద్దుల గుమ్మా' అంటూ మహిళలు ఆడిపాడారు.మహిళా సంఘాలు స్థానిక సంఘాల సహకారంతో బతుకమ్మ వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో మరింత ఉత్సాహభరితంగా జరిగాయి.మహిళలు పెద్ద సంఖ్యలో బతుకమ్మను నెత్తిన పెట్టుకొని రావడంతో సర్కిల్ కార్యాలయంలో సందడి నెలకొంది. అంతకుముందు రంగోలి,మెహందీ పోటీలు నిర్వహించారు. పోటీలో గెలుపొందిన మహిళలకు బహుమతులు ప్రధానం చేశారు. బతుకమ్మ వేడుకలను ఉద్దేశించి రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ తొమ్మిది రోజుల పాటు మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలు పేర్చి ఆటా, పాటలతో గౌరమ్మను కొలుస్తారని చెప్పారు.ఈ పండుగను ఘనంగా నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ప్రజలంతా ఆనందంగా ఉండేలా బతుకమ్మ దీవెనలు అందించాలని ఆకాంక్షించారు. బతుకమ్మ సంస్కృతి సంప్రదాయాలను ముందుతరాలకు వారసత్వంగా భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఆడపిల్లలకు పూలకు విడదీయరాని బంధం ఉంటుందని చెప్పారు.తెలంగాణ అస్తిత్వానికి చిహ్నం బతుకమ్మ అని కొనియాడారు.అనంతరం మహిళలు బతుకమ్మలను రాజేంద్రనగర్ లోని పత్తికుంటలో నిమజ్జనం చేశారు.బతుకమ్మ వేడుకలలో రాజేంద్రనగర్ బిజెపి ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి, అత్తాపూర్ కార్పొరేటర్ సంగీతగౌరీశంకర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సదాలక్ష్మి సర్కిల్ సిబ్బంది,పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.


## జంట జలాశయాల్లోకి భారీగా వరద..

**ఉస్మాన్ సాగర్ 11 గేట్లు,హిమాయత్ సాగర్ 6 గేట్లు ఎత్తివేత..**



**రాజేంద్రనగర్,సెప్టెంబర్26(సూర్యరేఖ)** ఎగువన కురుస్తున్న కుండపోత వర్షాలతో జంట జలాశయాలైన ఉస్మాన్ సాగర్,హిమాయత్ సాగర్ లోకి భారీగా వరద నీరు చేరుతోంది.ఈసా,మూసీ నదుల నుంచి పెద్ద ఎత్తున వరద ప్రవాహం జంట జలాశయాల్లోకి చేరడంతో అవి నిండుకుండలా మారాయి.గంటగంటకు వరద పెరుగుతుండటంతో జలమండలి అధికారులు రెండు జలాశయాల గేట్లను ఎత్తి మూసీలోకి వదులుతున్నారు. సాయంత్రం గంటల వరకు ఉస్మాన్ సాగర్ 11 గేట్లు 7 ఎడుగుల మేర ఎత్తి 7,986 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు.హిమాయత్ సాగర్ ఆరు గేట్లు మూడు అడుగుల మేర ఎత్తి 6,103 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.దీంతో మూసీలో వరద ప్రవాహం ఎక్కువైంది.దీంతో మూసీ నదికి వరద ఉధృతి పెరిగింది.మూసీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.నార్సింగి-మంచిరేవుల వద్ద రహదారిపై వరద నీరు పోటెత్తడంతో ఆ మార్గంలో రాకపోక నిలిపివేశారు.

# వ్యక్తి దారుణ హత్య..



**జల్ పల్లి,సెప్టెంబర్26(సూర్యరేఖ)** ఓ వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం జరిగింది.పహాడీ షరీఫ్ ఇన్స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. రాజేంద్రనగర్ ప్రాంతానికి చెందిన కొండకింది సురేందర్ రెడ్డి జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామకాలనీలోని తన షెడ్డును రాజస్థాన్ కు చెందిన జగదీష్ అనే వ్యక్తికి అద్దెకిచ్చాడు.అందులో కెమికల్స్ కు సంబంధించిన కంపెనీని ఏర్పాటు చేసుకొని మిగిలిన కొంత స్థలంలో ముడి సరుకును నిలువ ఉంచుతున్నారు.ఆ కంపెనీలో సేల్స్ మెన్ గా టెక్ చందు తివారి(35), సర్వర్ మాల్ అనే వ్యక్తి సూపర్వైజర్ గా పని చేస్తున్నారు.తివారితోపాటు మరో కార్మికుడు ఇమ్రాన్ అదే కంపెనీలోని ఓగదిలో నివాసం ఉంటున్నారు. వీరిద్దరూ చిన్న చిన్న విషయాలతో తరచూ గొడవ పడుతుండేవారు.శుక్రవారం ఉదయం 10 గంటలకు వీరి గదికి వెళ్ళిన సన్వర్ మాల్ రక్తపు మడుగులో టెక్ చందు తివారి మృతదేహం కనిపించింది.వెంటనే అతను యజమాని పోలీసులకు సమాచారం అందించాడు.పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా తివారి తల వెనక భాగంలో,కాలు భాగాలలో కత్తితో పొడిచిన గాయాలను గమనించారు.మృతదేహం పక్కనే కత్తితోపాటు ఓ కర్ర లభ్యమయింది. తివారి ఇమ్రాన్,ల మధ్య గొడవ కారణంగానే హత్య చేసి ఇమ్రాన్ అక్కడి నుండి పరాడయ్యాడన్న అనుమానంతో సురేందర్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని హత్యకు గల కారణాలపై విచారణ జరుపుతున్నారు.పంచనామ అనంతరం మృతదేహాన్ని ఉస్మానియా మార్చురికి తరలించారు.



# అనగనగా ఒక రాజు..
# నవ్వులు తెప్పిస్తోన్న నవీన్, మీనాక్షి!


జాతిరత్నాలు ఫేమ్ నవీన్ పోలిశెట్టి తాజాగా నటిస్తోన్న చిత్రం అనగనగా ఒక రాజు ఈ చిత్రంలో గుంటూరు కారం బ్యూటీ మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా కనిపించనుంది. ఈ సినిమా వచ్చే ఏడాది సంక్రాంతి బాక్సాఫీస్ బరిలో నిలిచింది. ఈ మూవీకి మారి దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే టీజర్ రిలీజ్ చేయగా.. సినీ ప్రియులను తెగ నవ్వించేసింది. ఇంకా ఈ మూవీ రిలీజ్‌కు దాదాపు మూడు నెలలకు పైగానే సమయం ఉంది. అయినప్పటికీ మేకర్స్ ముందుగానే ప్రమోషన్స్ ప్రారంభించారు. ఈ నేపథ్యంలోనే సంక్రాంతి ప్రోమోను రిలీజ్ చేశారు. ఇందులో హీరో, హీరోయిన్లు నవీన్ పోలిశెట్టి, మీనాక్షి చౌదరి చాలా సరదాగా నవ్వులు పండించారు. సినిమా ప్రమోషన్‌లో 24 క్యారెట్స్ గోల్డ్ అంటూ ఫన్నీగా ప్రోమోలో మెప్పించారు. ఇంకెందుకు ఆలస్యం ఈ ప్రోమోను చూసి ఎంజాయ్ చేయండి. కాగా.. ఈ సినిమాను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ మూవీకి మిక్కీ జె మేయర్ సంగీతమందిస్తున్నారు.

# అందాలతో కవ్విస్తోన్న కావ్య శ్రీ



బిగ్‌బాస్ సీజన్ 9 ఇప్పుడు మూడో వారం నడుస్తుంది. మొత్తం 15 మంది కంటెస్టెంట్స్ హౌస్ లోకి వెళ్లగా.. ఇప్పుడు 13 మంది ఉన్నారు. ఇక నిన్నటి ఎపిసోడ్ లో కామనర్ దివ్య నికితా హౌస్ లోకి వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. త్వరలోనే మరో సెలబ్రెటీ వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఇవ్వనున్నట్లు సమాచారం. బిగ్‌బాస్ సీజన్ 9 మూడో వారం ఎలిమినేషన్ సమయం దగ్గర పడింది. ఇప్పటికే మనీష్, శ్రష్టి వర్మ ఎలిమినేట్ కాగా.. ఇప్పుడు మరొకరు హౌస్ నుంచి బయటకు రానున్నారు. మరోవైపు వైల్డ్ కార్డ్ ఎంట్రీస్ స్టార్ట్ చేశారు. ఇప్పటికే కామనర్ దివ్య నికితా హౌస్ లోకి అడుగుపెట్టింది. ఇక త్వరలోనే సీరియల్ బ్యూటీ కావ్య శ్రీ హౌస్ లోకి వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఆమెతోపాటు మరో నలుగురు సైతం ఎంట్రీ ఇవ్వనున్నట్లు టాక్. అయితే ఇప్పటికే కావ్య శ్రీ పేరు కన్ఫార్మ్ అయినట్లు తెలుస్తోంది. బుల్లితెర ప్రేక్షకులకు కావ్య గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. తెలుగు జనాలకు ఇష్టమైన హీరోయిన్ ఈ అమ్మడు. గోరింటాకు, చిన్ని సహా పలు సీరియల్స్ ద్వారా తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది కావ్య. అలాగే బిగ్ బాస్ సీజన్ 8 సమయంలోనూ ఈ అమ్మడు పేరు మారుమోగింది. సీజన్ 8 విన్నర్ నిఖిల్, కావ్య ఒకప్పుడు ప్రేమలో ఉన్నారు. కానీ కొన్నాళ్లకే వాళ్లిద్దరు విడిపోయారు. దీంతో సీజన్ 8 సమయంలో నిఖిల్ చేసిన కామెంట్స్..కారణంగా కావ్య పేరు తెగ వినిపించింది. ఇక ఇప్పుడు సీజన్ 9లోకి ఈ అమ్మడు వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఇవ్వనున్నట్లు సమాచారం. అయితే మొదట్లో బిగ్ బాస్ లోకి రావడానికి ఒప్పుకొని కావ్య.. తర్వాత గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందట. దీంతో ఇప్పుడు ఆమె ఫోటోస్ నెట్టింట తెగ వైరలవుతున్నాయి.

## గోట్ ఫైట్ నేపథ్యంలో 'జాకీ'



భారతీయ సినిమాలో తొలిసారిగా మట్టి రేసింగ్ నేపథ్యంలో రూపొందిన 'మడ్డీ' చిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో తెలిసిందే. అదే విజయోత్సాహంతో మరింత ఆసక్తికరమైన కథాంశంతో, ప్రేక్షకులకు థ్రిల్‌ను పంచడానికి డా.ప్రగభల్ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'జాకీ'. పీకే7 స్టూడియోస్ సమర్పణలో డైరెక్టర్ డా౹౹ ప్రగభల్ తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా చిత్రమిది. ఈ మూవీకి సంబంధించిన ఫస్ట్ లుక్ విడుదల అయింది. 'వినుత్నమైన కథతో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో గోట్స్ ఫైట్ ఆసక్తికరంగా ఉంటాయి. ముఖ్యంగా మధుర్కైలో సాంప్ర దాయంగా కొనసాగుతున్న ఈ గోట్ ఫైట్ చుట్టూ అల్లుకున్న కథతో దీన్ని తెరకెక్కించాం. కేవలం ఫైట్స్ మాత్రమే కాదు అద్భుతమైన భావోద్వేగాలతో ప్రేక్షకులను కట్టిపడేసేలా ఈ సినిమా ఉంటుంది. రియల్ లోకేషన్స్‌లో చిత్రీకరించడమే కాకుండా 2022 నుంచి అక్కడి సాంస్కృతి సాంప్రదాయాలను అర్థం చేసుకోవడానికి అదే ప్రాంతంలో ఉన్నాను. సహజ సిద్దంగా చిత్రీకరించేందుకు అక్కడి ప్రజలతో మమేకమై, ప్రతీదీ తెలుసుకొని జాగ్రత్తగా షూట్ చేశాం' అని దర్శకుడు ప్రగభల్ చెప్పారు.

# అధికార మదం తలకెక్కిన బాలకృష్ణ బహిరంగ క్షమాపణ చెప్పాలి

**- అఖిల భారత చిరంజీవి యువత**





అసెంబ్లీ వేదికగా మెగాస్టార్ చిరంజీవిని ఉద్దేశించి వ్యంగంగా మాట్లాడిన నందమూరి బాలకృష్ణ వెంటనే చిరంజీవికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని అఖిల భారత చిరంజీవి యువత తెలిపింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు రవణం స్వామి నాయుడు ఒక లేఖను విడుదల చేశారు. అసెంబ్లీ సాక్షిగా మెగాస్టార్ శ్రీ చిరంజీవి గారిని ఉద్దేశించి వ్యంగంగా మాట్లాడిన నందమూరి బాలకృష్ణ గారు వెంటనే బహిరంగంగా క్షమాపణ చెప్పాలి. తనను తాను అతీత శక్తిగా భావించుకుంటూ నందమూరి బాలకృష్ణ గారు మెగా కుటుంబంపై గతంలో కూడా అనేక సార్లు అవమానకరంగా మాట్లాడటం జరిగింది. వివాదాలకు దూరంగా ఉండే మా చిరంజీవి గారు ఎప్పుడూ వాటిపై స్పందించలేదు. అభిమానులుగా మేము కూడా ఆయన మనసెరిగి సంయమనం పాటించాము. బాలకృష్ణ గారి కుటుంబం తీవ్ర వేధింపులకు గురై, జైలు పాలైనప్పుడు అండగా నిలుచుందీ%ా% ఆయన కుటుంబం అధికారంలోకి రావడానికి అహర్నిశలూ కృషి చేసింది మెగా కుటుంబమే అన్న విజ్ఞత మరిచి, అధికార మదం తలకెక్కించుకున్న బాలకృష్ణ గారు నేడు చట్టసభల్లో సైతం చిరంజీవి గారి ప్రతిష్టను దిగజార్చేవిధంగా మాట్లాడేందుకు తెగించారు. ఈ వ్యాఖ్యలు మా దైవం చిరంజీవి గారిని సైతం బాధించాయని ఆయన ప్రతిస్పందన ద్వారా అర్థమవుతోంది. మెగా కుటుంబం అండగా నిలవకపోయుంటే మీ పరిస్థితి ఎంత దారుణంగా ఉండేదో ఒక్కసారి ఊహించుకుంటే మంచిదని హితవు పలుకుతున్నాం. మరోసారి ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడితే మెగా అభిమానుల తీవ్ర ఆగ్రహాన్ని చవిచూడాల్సిన పరిస్థితి నెలకొంటుందని విన్నవిస్తున్నాం. చిరంజీవి అభిమానులుగా మేము సైతం బాలకృష్ణ వైఖరిని, వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. వెంటనే బాలకృష్ణ గారు స్పందించి, బహిరంగ క్షమాపణలు తెలపాలని డిమాండ్ చేస్తున్నాం. లేని యెడల బాలకృష్ణ గారు ప్రజాక్షేత్రం తీవ్ర నిరసనలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరిస్తున్నాం. అంటూ అఖిల భారత చిరంజీవి యువత తెలిపింది.




## అఫీషియల్..
## 'ఓజీ' మొదటి రోజు కలెక్షన్లు ఎంతంటే.!

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన తాజా చిత్రం 'ఓజీ' గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమా మొదటిరోజు కలెక్షన్స్‌ని చిత్రబృందం సోషల్ మీడియాలో ప్రకటించింది. ఈ చిత్రం మొదటిరోజు రూ.154 కోట్ల వసూళ్లను సాధించినట్లు చిత్రబృందం ప్రకటించింది. దీంతో మొదటిసారి పవన్ కళ్యాణ్ డే1లో రూ.100 కోట్లు కలెక్షన్లు సాధించిన హీరోగా రికార్డులకెక్కాడు. సుజిత్ దర్శకత్వం వహించిన ఈ సినిమాను డీవీవీ ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై దానయ్య నిర్మించాడు. గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రంలో ఇమ్రాన్ హష్మీ విలన్‌గా నటించగా, హీరోయిన్‌గా ప్రియాంక అరుల్ మోహన్ పవన్ సరసన కథానాయికగా నటించింది. అర్జున్ దాస్, ప్రకాష్ రాజ్, శుభలేఖ సుధాకర్, హరీష్ ఉత్తమన్ తదితరులు కీలక పాత్రల్లో మెరిశారు.



# రూ.100కోట్ల వసూళ్లు..
# నేడు ఓటీటీలో స్ట్రీమింగ్

మాలీవుడ్ ఇండస్ట్రీ రికార్డ్ ను తన పేరుతో రాసుకున్న మోహన్ లాల్ ఇటీవల తుడరమ్‌తో బ్లాక్ బస్టర్ అందుకున్నాడు. ఆ సినిమా రిలీజ్ అయిన కొద్దీ రోజుల గ్యాప్ లోనే హృదయపూర్వం అనే మరో ఫ్యామిలీ ఓరియెంటెట్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఓనమ్ కానుకగా హృదయ పూర్వం వరల్డ్ వైడ్ గ రిలీజ్ అయింది. ఎంపురాన్, తుడారమ్ తో డబుల్ హండ్రెడ్ క్రోర్ చిత్రాలను దింపిన లాలట్టన్.. హృదయపూర్వం హ్యాట్రిక్ హిట్ అందుకున్నాడు. ఓనం రోజు అనేక సినిమాలు రిలీజ్ అయిన కూడా హృదయపూర్వం సూపర్ హిట్ టాక్ తో రూ. 100 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టి బ్లాక్ బస్టర్ గా నిలిచింది. కాగా ఇప్పుడు ఈ సినిమా డిజిటల్ ప్రీమియర్ కు వచ్చేసింది. ఓటీటీలో మలయాళ సినిమాలకు ఉండే క్రేజ్ వేరు. అందుకే వీకెండ్ వస్తుందంటే.. మాలీవుడ్ మూవీస్ కోసం ఈగర్లీ వెయిట్ చేస్తుంటారు. ఎవ్రీ ఫ్రైడేలాగా ఈ వీకెండ్ కూడా మలయాళ స్టార్ మోహన్ లాల్ నటించిన హృదయ పూర్వం డిజిటల్ స్ట్రీమింగ్ కు వచ్చింది. రిలీజ్ కు ఈ ముందే ఈ సినిమా డిజిటల్ రైట్స్ ను ప్రముఖ ఓటీటీ సంస్థ జియో హాట్ స్టార్ కొనుగోలు చేసింది. థియేటర్ సూపర్ హిట్ అయిన ఈ సినిమా ఆగస్టు 28న రిలీజ్ కాగా నాలుగు వారల అనంతరం సెప్టెంబర్ 26 అనగా ఈ రోజు నుండి జియో హాట్ స్టార్‌లో స్ట్రీమింగ్ కాబోతుంది. మలయాళంతో పాటు తెలుగు, తమిళ్. కన్నడ, హిందీ వంటి పాన్ ఇండియా భాషల్లో హృదయపూర్వంను స్ట్రీమింగ్ చేస్తోంది హాట్ స్టార్.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,